# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :12   సంచిక: 08   హైదరాబాద్   2012 డిసెంబరు   పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com**   వార్షిక సభ్యత్వం : రూ.100/-



# నూతన సంవత్సర శుభాకాంక్షలు

## 2012 – 2018
### (7 years Calendar)

| Years | JAN | FEB | MAR | APR | MAY | JUN | JUL | AUG | SEP | OCT | NOV | DEC |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 2013 | B | E | E | A | C | F | A | D | G | B | E | G |
| 2014 | C | F | F | B | D | G | B | E | A | C | F | A |
| 2015 | D | G | G | C | E | A | C | F | B | D | G | B |
| 2017 | G | C | C | F | A | D | F | B | E | G | C | E |
| 2018 | A | D | D | G | B | E | G | C | F | A | D | F |
| | 31 | 28 | 31 | 30 | 31 | 30 | 31 | 31 | 30 | 31 | 30 | 31 |

| Leap Years | 31 | 29 | 31 | 30 | 31 | 30 | 31 | 31 | 30 | 31 | 30 | 31 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 2012 | G | C | D | G | B | E | G | C | F | A | D | F |
| 2016 | E | A | B | E | G | C | E | A | D | F | B | D |

**A**

| M | T | W | T | F | S | S |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 12 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | 31 | | | | |




**B**

| M | T | W | T | F | S | S |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | 31 | | | |

**C**

| M | T | W | T | F | S | S |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | 31 | | |

**D**

| M | T | W | T | F | S | S |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | |

**E**

| M | T | W | T | F | S | S |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 |

**F**

| M | T | W | T | F | S | S |
|---|---|---|---|---|---|---|
| | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |
| 31 | | | | | | |

**G**

| M | T | W | T | F | S | S |
|---|---|---|---|---|---|---|
| | | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |
| 30 | 31 | | | | | |

31st Jan – Amarthithi, 25th Feb – Birthday, 10th Jul – Silence day, 16th Oct – Manonash, Kojaguda, 14th Nov – Jubilee Hills Center Anniversary

**డిజైన్ & కాన్సెప్ట్: నోరి రామ సుబ్బారావు, కోఠి సెంటర్**

## బాబా సందేశం

నూటికి నూరు శాతం బాబావారి ఇచ్ఛ ప్రకారం మనం నడుచుకునే ప్రయత్నం చేస్తే, బాబా తప్పక సహాయం అందిస్తారు.

When each of you tries 100 percent to do as Baba wants He is surely near you helping you.

– మెహెరా మాయి

**గౌరవ సంపాదకులు**
మల్లాది కృష్ణానంద్
**99595–53218,**
**krishnanandm@yahoo.com**
**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
**040-65699611**

## లోపలి పేజీలలో...


| | |
|---|---|
| 1. సంపాదకీయం | 5 |
| 2. అవతారుని 44వ అమరతిథి | 6–15 |
| 3. నేస్తమా | 16 |
| 4. తెలుగువారి వసతి గృహం | 17–18 |
| 5. సర్వధర్మాన్ పరిత్యజ్య... | 19 |
| 6. లార్డ్ మెహెర్ | 20–23 |
| 7. గుస్తాద్ జీ | 24–25 |
| 8. జూబ్లీ హిల్స్ బాబా కేంద్రం 26వ వార్షికోత్సవం | 26–27 |
| 9. మెహెరాబాద్‌లో దర్శనీయస్థలాలు | 28–36 |
| 10. మా మాటలు | 37–39 |


**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్–500 087
ఫోన్: 99595–53218

### మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# అవతారుని 44వ అమరతిథి

అవతారుని 44వ అమరతిథి 2013 జనవరి 30 ఉదయం 8 గంటల నుండి ఫిబ్రవరి 1 మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఐతే జనవరి 31 అత్యంత ప్రధానమైన రోజు. ఆ రోజున అవతార్ మెహెర్‌బాబా సమాధి ఎదురుగా మధ్యాహ్నం 12 నుండి 12.15 వరకు బాబా ప్రేమికులందరూ మౌనం పాటించే సమయమని ప్రత్యేకంగా గుర్తించాలి.

## వసతి సదుపాయం

మెహెరాబాద్‌లో వసతి సౌకర్యం కోరుకునే యాత్రికులు ఒక్కొక్కరికి రూ. 50/- ల చొప్పున నగదును "అమరతిథి డొనేషన్స్" పేరిట పోస్టల్ మనీ ఆర్డరు లేదా బ్యాంక్ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా **మెహెర్‌బాబా ట్రస్టు అడ్రస్సు –**

**'అమరతిథి డొనేషన్స్", అవతార్ మెహెర్‌బాబా పి.పి.సి. ట్రస్టు, పోస్ట్ బ్యాగ్ నెం. 31, కింగ్స్ రోడ్, అహ్మద్ నగర్, మహారాష్ట్ర – 414 001. పంపాలి. ఇందుకు ఆఖరు తేది 2013 జనవరి 7.**

ఏడు సంవత్సరాల లోపు పిల్లలకు ఎలాంటి సొమ్ము వసూలు చేయరు. ఎలక్ట్రానిక్ మనీఆర్డర్ ద్వారా మీరు "అమరతిథి డొనేషన్స్" పంపుతున్న ఎడల మీ పేరు ప్రక్కనే ఎంతమంది పురుషులు / స్త్రీలు తెలియచేయాలని కోరుతున్నారు. ముందుగా నగదు పంపలేని పక్షంలో 2013 జనవరి 30, 31 తేదీల్లో దిగువ మెహెరాబాద్‌లోని విచారణ కౌంటర్ల వద్ద ఒక్కొక్కరికి రూ. 100/- చొప్పున చెల్లించవలసి ఉంటుందని ట్రస్టు సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**పరుపులు** పరుపుల కాంట్రాక్టరు రెండు రోజుల బసకు ఒక్కొక్క పరుపుకు రూ. 50/- చొప్పున అద్దెకు ఇవ్వనున్నారు. ఇందుకోసం ముందుగా –శ్రీమతి ఉషా.అశోక్ సేర్, బంగ్లా నెం. 93, ఉషాకాల్, ఆనంద్‌నగర్, గుల్‌మొహర్ రోడ్, అహ్మద్ నగర్, మహరాష్ట్ర – 414 003 కు తగిన నగదును మనీ ఆర్డర్ ద్వారా పంపవలెను.

భజనలు, పాటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించదల్చుకునేవారు,

**శ్రీ మెహెర్‌నాథ్ బి.కల్చూరీ, ట్రస్టీ, అవతార్ మెహెర్‌బాబా పి.పి.సి. ట్రస్టు, పోస్ట్ బ్యాగ్ నెం. 31, కింగ్స్ రోడ్, అహ్మద్ నగర్, మహరాష్ట్ర – 414 001, అనే చిరునామాకు 2012 డిసెంబరు 31వ తేదీ లోగా తెలియజేయాల్సిందిగా కోరుతున్నారు.**

## సంపాదకీయం

# నవతరం

అప్పటికింకా మెహెర్‌బాబా మౌనం చేపట్టలేదు. మెహెరాబాద్‌లో స్థానికంగా గల ఒక రైతు సేద్యం చేసుకుంటుంటే అతనితో బాబా నాకు ఓక్రా (బెండకాయ) అంటే చాలా ఇష్టం. ఓక్రాను నీ పొలంలో పండించగలవా? అని అడిగారు. అదెంత భాగ్యం బాబా అన్నాడా రైతు. ఐతే ఓ షరతు. పది రోజుల్లోపే ఆ పంట పండించాలన్నారు బాబా. నాదేముంది బాబా. భూమిని దుక్కి దున్ని, విత్తనాలు నాటి, ఎరువు, నీరు పెట్టడమే నా పని. ఆపై అంతా నీ ఇచ్ఛ అన్నాడతను. నా పనిని నేను చేస్తాను. నీవు భగవంతుడివి. పంట పండించడం నీచేతుల్లో వుంది బాబా అని వినమ్రంగా అన్నాడా ఆ రైతు. ఆశ్చర్యం ఏమంటే 10 రోజుల్లోనే ఆ ఓక్రా పంట చేతికందొచ్చింది. దాన్ని బాబాకు తన ప్రేమకానుకగా ఆ రైతు ఇచ్చాడు. కానీ ఈ విషయం ప్రపంచానికి 1969 దాకా ఏ మాత్రం తెలియదు. ఆ రైతు తనకూ-బాబాకు మధ్య జరిగిన సంభాషణని బాబా దేహత్యాగం చేశాక మాతో చెప్పాడని బాబావారి చెల్లెలు మణీజా 1984లో గ్లో పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు. ఆమె ఇంకా మరెన్నో ఆసక్తికర విషయాలు ఆ పత్రికతో చెబుతూ, మనకొచ్చే సందేహాలన్నింటికీ బాబా ముందుగానే జవాబులు ఇస్తారన్నారు. మన అవసరాలను కూడా ఆయన ముందుగానే ఆదుకుంటారని అన్నారు.

1969 ఏప్రిల్‌లో పూనేలోని గురుప్రసాద్‌లో బాబా దర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందుకోసం సర్క్యులర్ నొకదాన్ని అందరికీ పంపివేశారు. ఐతే, 1969 జనవరి 31న బాబా భౌతిక దేహత్యాగం చేశారు. మరి ఏప్రిల్‌లో గురుప్రసాద్ దర్శన కార్యక్రమం మాటేమిటన్నది మా ముందున్న సమస్య. బాబా లేకుండా దర్శన కార్యక్రమం ఏమిటనీ, తీరా అలాంటి ఏర్పాట్లు చేస్తే ఎంతమంది వస్తారోనన్నది మరో ప్రశ్న. ఇలా మాలో మేం తర్జనభర్జన పడుతున్న సమయంలో "in March you march to Poona**"** గతంలో మాతో బాబా అన్న మాటలు గుర్తుకొచ్చాయి. అలాగే, "You all will see. My young ones. My children. You all will see them అన్న మాటలూ జ్ఞప్తికొచ్చాయి. ఏమిటి బాబా **మీరూ..మీర**ని అంటున్నారు అనగానే నేనెప్పుడూ అందర్నీ చూడగల్గుతాను కదా అన్నారు. అంతేకాదు ఇంకా వివరంగా "You know this time I will give darshan only to my young ones, new young ones" అన్నారు. అదేమిటి బాబా ఎన్నాళ్ళ నుంచో ఎలిజబెత్, ఇంకా చాలామంది నీ దర్శనం కోరుతున్నారు కదా అంటే " Oh yes, some, of course, of my old lovers will be there, but mainly the young ones" అని బాబా అన్నారు. అదే నిజమైంది. మీకూ తెలుసు కదా! 1969లో బాబాను దర్శించుకున్న వారిలో 95% మంది క్రొత్తవారే!! వారెవరూ భౌతికంగా బాబా మనమధ్యనుండగా దర్శించుకోలేదు. వీరందర్నీ బాబా పేరు పేరునా ప్రత్యేకంగా ఎంపిక చేసుకున్నారని మణి పేర్కొన్నారు.

ఐతే నేడు మెహెరాబాద్‌కు ప్రతి అమరతిధికి విచ్చేస్తున్న **నవతరం** ప్రేమికులందరూ అవతారుడు ముందుగా ఎంపిక చేసుకున్నవారేనని ప్రత్యేకంగా పేర్కొనాలా ??

## ప్రత్యేక వ్యాసం

# అవతారుని 44వ అమరతిథి

## 2013 జనవరి 31



అవతార్ మెహెర్‌బాబా భౌతికంగా మన మధ్యన లేరు. కానీ, ఆయన తన భక్తులతో, ప్రేమికులతో నిత్య సహచరునిగా వున్నాడు. మెహెర్‌బాబాను ప్రేమించే వారికి, ఆయన్ని ఆరాధించే వారందరికీ ఆయన్ని పిలిస్తే ప్రతిక్షణం పలుకుతున్నాడు. మనస్సులో అనుకున్నదే తడవుగా ఆయన వారికి మరింత చేరువగా వుంటున్నాడు.

మెహెర్‌బాబా 1969 జనవరి 31న తన భౌతికదేహ త్యాగం చేశారు.

మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా కేంద్రానికి సుమారు 5 కి.మీ. దూరంలో గల మెహెరాబాద్‌లో చిన్న కొండపైన మెహెర్‌బాబా సమాధి వుంది. ఈ సమాధిని 1930వ దశకంలోనే మెహెర్‌బాబా స్వీయ పర్యవేక్షణలో చాలా నిరాడంబరంగా నిర్మించారు.

2013 జనవరి 31న మెహెర్‌బాబా 44వ అమరతిథి వార్షికోత్సవాలు జరుగుతున్నాయి. బాబా భక్తులు అధికసంఖ్యలో వీలున్న వారందరూ జనవరి 30 నాటికే మెహెరాబాద్‌లోగల బాబా సమాధి ప్రాంగణానికి చేరతారు. జనవరి 30,31 ఫిబ్రవరి 1వ తేదీలలో మూడు రోజులు ప్రత్యేక అమరతిథి కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తున్నారు.

కాగా, రాష్ట్రంలో కూడా పలు ప్రాంతాలలో, మెహెర్‌బాబా సెంటర్లలో జనవరి 31న అవతారుని అమరతిథి వేడుకలు జరుపుతారు. మెహెరాబాద్‌దాకా వెళ్ళలేని వారు పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో గల మెహెరస్థాన్‌కు, హైదరాబాద్‌లోనైతే ఈసామియాబజార్‌లోని కోఠి మెహెర్ సెంటర్, లేదా జూబ్లిహిల్సు రోడ్డు నంబరు 36 చివరన గల జూబ్లి సెంటర్‌లకు బాబా ప్రేమికులు పెద్దఎత్తున హాజరవుతారు. అలాగే, రాష్ట్రంలో గల అన్ని జిల్లాలలో మెహెర్‌బాబా కేంద్రాలున్నాయి. అన్నింటా కూడా అమరతిథి వేడుకలు ఘనంగా జరుపుతారు. అవతార్ మెహెర్‌బాబా 1969 జనవరి 31 మధ్యాహ్నం 12 గంటల సమయంలో భౌతిక దేహత్యాగం చేశారు. కాబట్టి మెహెర్‌బాబా

భక్తులందరూ మెహెరాబాద్‌లోని బాబా సమాధి దగ్గర జనవరి 31న మధ్యాహ్నం 12 గంటల నుండి 12.15 వరకూ మౌనావతారుడు మెహెర్‌బాబాను స్మరిస్తూ- అందరూ మౌనంగా ఉంటారు. అదేవిధంగా అన్ని మెహెర్‌బాబా కేంద్రాలలో ఆ సమయంలో బాబా భక్తులు మౌనం పాటిస్తారు.

**ఏదేని కారణంగా, పని ఒత్తిడిలో బాబా కేంద్రాలకు వెళ్ళలేనివారు వారెక్కడ వున్నా జనవరి 31 మధ్యాహ్నం 12 గంటల నుండి 12.15 నిముషాల సమయంలో మెహెరుడిని తలుచుకుంటూ అవతారుని దివ్యాశీశ్శులు పొందగలరు. ఇదొక అరుదైన మహత్తర అవకాశంగా భావించవల్సింది.**

మెహెర్‌బాబా 1925 జూలై 10 నుండి మౌనంలో వున్నారు. మౌనంగా వుంటూనే ఆయన అనేక సందేశాలు సమస్త మానవాళి కోసం అందజేశారు. మౌనంగా వుంటూనే - ఆయన గాడ్ స్పీక్స్- **'భగధ్వచనం'**- అనే గ్రంథం రాశారు. ఇప్పటికే అనేక దఫాలు పునర్ముద్రితమైన ఈ గ్రంథం, కనీసం ఒకసారైనా చదవమని బాబా తన భక్తులను కోరారు. ఈ గ్రంధాన్ని మహాత్మాగాంధీకి, భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఇలా పలువురు పెద్దలు- ప్రముఖులకు సయితం బాబా భక్తులు అందజేశారు. అన్ని బాబా కేంద్రాలలో భగవద్వచనం ప్రతులు లభ్యమవుతున్నాయి.

మెహెర్‌బాబా మానవ రూపంలో వచ్చిన సాక్షాత్తూ ఈ యుగావతారుడు, భగవంతుడు. భగవంతుడు మానవరూపంలో మన మధ్యకు వచ్చినప్పుడు ఏ యుగంలోనైనా - భగవంతుడిని దరిచేరి, ఆదరించి, ప్రేమించిన వారి సంఖ్య పరిమితంగానే వుంటుంది.

**అనంతమైన భౌతిక బాధలు**

మెహెర్‌బాబా సమస్తమానవాళి కోసం భౌతికంగా అనంతమైన బాధలు అనుభవించారు.

ఎన్నో సంవత్సరాలు ముందుగానే మెహెర్‌బాబా 1969 జనవరి 31న తన దేహత్యాగం గురించి అనేక సంకేతాలు ఇచ్చారు.

1969 ఏప్రిల్ 10 నుండి జూన్ 10 వరకూ మూడు నెలలు పూనేలోని గురుప్రసాద్ భవనంలో తన దర్శనం - సహవాస్ తన ప్రేమికులకు ఇస్తానని మెహెర్‌బాబా ప్రకటించారు. కానీ, 1969 జనవరి నెలలోనే ఆయన ఆరోగ్యం బాగా క్షీణించింది. ఆయన దేహంలోని రక్తంలో యూరియా శాతం అనూహ్యంగా పెరిగింది. ఇది పరిశీలించిన వైద్యులు మెహెర్‌బాబాను తక్షణం వైద్య పరీక్షల నిమిత్తం పూనేలోని పెద్ద ఆసుపత్రికి తరలించాలని కోరారు. కానీ, మెహెర్‌బాబా అందుకు అంగీకరించలేదు. ఆయన దగ్గర అతి సన్నిహితంగా వుండే బాబా ప్రేమికులు బాబా మండలి సభ్యుల ఆవేదనను ఆయన సున్నితంగా తిరస్కరించారు.

**If you want me to drop this body, then take me to Poone!**

**Otherwise, don't talk of going there** అని బాబా సంజ్ఞలతో పూనేకి వెళ్ళడాన్ని వారించారు. అదేసమయంలో మండలివారిని బుజ్జగించే ధోరణిలో -తన దర్శన సహవాస్ విషయమై ప్రస్తావిస్తూ- నేను నా భక్తులకు, ప్రేమికులకు పడుకుని దర్శనమిస్తాను. అలాచేస్తే బాగుండదా?? అని ప్రశ్నించారు.

**"If I give my darshan to my lovers lying down, would there be anything wrong in that, He asked"** అలా ఏం లేదు బాబా. నీకు ఎలా వీలుగా వుంటుందో అదే మేమందరం కోరుకుంటాం అని, బాబా మండలి జవాబిచ్చారు.

1969 ఏప్రిల్ నుండి మూడు నెలల పాటు పూనేలో దర్శన - సహవాస్ నిర్వహిస్తామని సమాచారం అందరికీ పంపాం. బాబా ఆరోగ్య పరిస్థితి బాగాలేదు కదా! ఈ పరిస్థితుల్లో బాబా దర్శన కార్యక్రమం సాధ్యమవుతుందా? వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తే ఎలా వుంటుంది అని బాబా మండలి వారు ఆందోళన చెందుతుంటే, ఇది గమనించిన అవతారుడు ఏమన్నారో తెలుసాండి!!

ఈ దఫా తానిచ్చే ఆఖరి దర్శనం చాలా విభిన్నమైంది. మౌనావతారునిగా తానిచ్చే ఈ దర్శనం చిట్ట చివరిది, అనన్య సామాన్యమైనదీను అని బాబా నిర్ద్వందంగా ప్రకటించారు.

**"It will be different from all darshans, and it will be the last in silence. It will be the darshan of darshans unparalleled"** అన్నారు.

ఇలాగే మరో సందర్భంలో "ఏమీ ఆలోచించకండి. బాధపడొద్దు. ఈ నెలాఖరు కల్లా (జనవరి 1969) అంతా బాగు- బాగు"- అని సందేశమిచ్చారు.

**Don't worry. All will be well by the end of this month**

ఈ మాటల్లో నిక్షిప్తమైన గూఢార్థం మెహెరుని సన్నిహితులు సయితం చివరిక్షణం దాకా గ్రహించలేదు.

జనవరి 10 నాటికి అవతారుని ఆరోగ్యం క్రమేణా క్షీణించసాగింది.

**I am God and I suffer for everyone, but if you go on serving me as conscientiously as you are now, I will get well** అని బాబా అన్నారు.

జనవరి 12 తర్వాత బాబా మండలి హాలులోకి రాలేదు. రోజురోజుకీ ఆయన ఆరోగ్యం మరింత క్షీణించసాగింది. మండలి సభ్యురాలు డాక్టర్ గోహెర్ బాబాకు దగ్గరగా వుండి - వైద్య సేవలు అందజేసింది.

బాబా ఆరోగ్యం బాగాలేకున్నా- తన మండలి ప్రేమికుడు- భావూ కల్చురీ జన్మదినం జనవరి 13న గుర్తుంచుకుని, ఆరోజున బాబా ఆయన్ని దగ్గరగా తీసుకుని, ప్రేమతో తన ఆలింగనం ఇచ్చారు.

మెహెరాబాద్‌లో జనవరి 14న సంక్రాంతి పండుగను వేడుకగా జరుపుకున్నారు.

ఆ రోజున పాశ్చాత్య బాబా ప్రేమికుడు డాన్-ఇ-స్టీవెన్స్- బర్త్‌డే జరిపారు. బాబా అందరికీ స్వీట్లు పంచారు. డాన్‌కు బాబా తన ఆలింగనం ఇచ్చారు. జనవరి 24న బాబా ప్రేమికుడు ఆస్ట్రేలియన్ దేశీయుడు, కవి- పండితుడు ఫ్రాన్సిస్ బ్రాబ్‌జాన్ బర్త్‌డేని కూడా బాబా సమక్షంలో జరుపుకున్నారు. ఆ రోజున బాబా ఆయన్ని ప్రేమతో తన అక్కున తీసుకున్నారు. ఆ రోజు రాత్రిపూట భావూజీతో బాబా సంజ్ఞలతో ఇలా అన్నారు.

"నేను చెప్పేది శ్రద్ధగా వినమని ఆదేశిస్తూ - నా జీవిత చరిత్రని పద్యరూపకంలో రాయమని ఆదేశించారు.

బాబా తీవ్ర అనారోగ్యంతో బాధలో వున్నారు. అంతటి బాధలో కూడా బాబా భావూజీని 800 పుటలలో తన జీవిత కథను, అందరికీ అర్థమయ్యేరీతిలో, సుళువుగా వుండే భాషలో రాయమని, తన సహాయం భావూకు తప్పక ఉంటుందని అన్నారు.

నీవు ఏది రాసినా నాకు నచ్చుతుందని మెచ్చుకోలుగా ప్రోత్సహించారు.

నీవు బాగా రాయగలవని, బాబా భావూకి కితాబిచ్చారు.

**Listen carefully to what I say. I am giving you very important work. I want you to write my biography in verse.**

ఈ మాటలు బాబా చెప్పేటప్పుడు ఆరోగ్యం బాగాలేక తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఆ బాధను చూడలేక యిప్పుడేమీ వద్దు బాబా - నీ ఆరోగ్యం కుదుటపడ్డాక అన్నీ వివరంగా చెబుదువులే అన్న భావూ మాటల్ని లెక్కచేయక, బాబా తన సంజ్ఞలు కొనసాగిస్తూ

**I tell you honestly. Remember it, I like your writing very much. And when I like it what more do you want** అని తిరిగి అన్నారు.

బాబా ఆదేశాల ప్రకారం భావూజీ ఆ దరిమలా హిందీలో అవతారుని జీవిత చరిత్రను 'మెహెర్ దర్శన్' పేరిట పద్యంలోనూ, వచనంలో - **'మెహెర్‌ప్రభు'** అని రాశారు.

అలాగే ఇంగ్లీషులో ఈ గ్రంథం Lord Meher పేరిట లభిస్తోంది. అవతారుని సమగ్ర జీవితచరిత్ర, ఎనిమిది సంపుటాలలో, ఐదువేల పేజీలలో అత్యంత సరళమైన మధురమైన ఇంగ్లీషులో రాసిన ఈ గ్రంథం ప్రతిఒక్కరూ చదవాలి. ప్రతి బాబా ప్రేమికుని ఇంట్లో ఈ పుస్తకాలు ఉండటం ఎంతో అవసరం.

పద్యరూపంలో హిందీలోని మెహెర్‌దర్శన్, తెలుగులో **"మెహెర్‌దర్శన్"** పేరిటనే Dr. MBVIR శర్మ- 'ద్విపదలో' అనువదించారు. శ్రీ దశిక ప్రసాదరావు, మెహెర్‌బాబా పత్రిక వ్యవస్థాపకులు ఈ గ్రంధాన్ని ప్రచురించి- బాబా ప్రేమికులందరికీ అందజేశారు. "It was His wish that I write it and by doing so, I have fulfilled His last orders to me" అని భావూ బాబా ఎడల తన విధేయత ప్రకటించారు.

జనవరి 29 నాటికి బాబాకు Jolts - ఈడ్పులు వంటి వాటితో తీవ్ర బాధ అనుభవించారు. ఈ సమయంలో జనవరి 30న బాబా తన మండలి సభ్యుడు, అవతారునికి అత్యంత సన్నిహితుడైన ఏరుచ్‌ని పిలిపించి, మెహెరాబాద్‌లో వుంటున్న

బాబా మండలి సభ్యులు పాద్రీ, ఛగన్‌– లను మెహెరాజాద్‌కు (బాబా నివాసముంటున్న ప్రాంతం) ఏడురోజులు ఇక్కడ వుండేలా వారిని రమ్మనమని కబురు పంపమన్నారు.

ఈ కబురు అందగానే పాద్రీ మెహెరాజాద్‌కు వచ్చాడు. పాద్రీ మెహెరాజాద్‌కు వెళ్ళాక, మెహెరాబాద్‌లో వుంటున్న మహ్మద్‌మస్తు, స్థానిక బాబా ప్రేమికుడు– 'సిద్ధూ'ని పిలిచి పాద్రీ గురించి వాకబు చేయగా, సిద్ధూ జరిగిన విషయమంతా క్లుప్తంగా మస్తుతో చెప్పాడు. ఈ మాటలు విన్న మస్తు, పాద్రీ రేపటికల్లా తిరిగి వస్తాడులే! అని అన్నాడు. **'దాదా'** (బాబా) కూడా రేపు ఇక్కడకు వస్తున్నాడు. గుస్తాద్‌జీలో (ఆయన 1958లో మరణించాడు) కలుస్తున్నాడని చాలా స్పష్టంగా మహ్మద్ మస్తు సిద్ధూతో అన్నాడు.

మహ్మద్ మస్తు మాటలు సాధారణంగా అందరికీ అర్థంకావు. అలాంటిది ఈ నాలుగు మాటలు మాత్రం మహ్మద్‌మస్తు చాలా సుస్పష్టంగా పలికాడని సిద్ధూ పేర్కొన్నాడు.

## Remember this I am not this body:

ఎప్పటిలాగా భావూజీ రాత్రి కాపలాదారునిగా 1969 జనవరి 30న బాబా సమక్షంలో వున్నారు. అప్పుడు సమయం రాత్రి 9.15 నిముషాలు. బాబా చాలా ఆనందంగా కనిపించారు. ఆరోగ్యంగానూ అగుపించారు. బాబా భావూజీతో సంజ్ఞలు చేస్తూ ఇది గుర్తుంచుకోండి!! నేను ఈ శరీరాన్ని కాదు.

"Remember this -- I am not this body" – అని బాబా ప్రకటించారు.

అనంతరం – మండలి ప్రేమికుడు అలోబా తన డ్యూటీకై వచ్చాడు.

నీవు వెళ్ళి విశ్రాంతి తీసుకో అని బాబా భావూతో అన్నారు.

ఐతే, ఒక గంట తర్వాత తిరిగి బాబా – భావూజీని పిలిపించారు.

**ఈ సమయంలో భావూజీతో బాబా కేవలం రెండు మాటలు మాట్లాడారు.**

**याद रक** – గుర్తుంచుకో!! I am not this body

నేను ఈ శరీరాన్ని కాదు. నేను భగవంతుడిని అని స్పష్టంగా ప్రకటించారు.

ఇలా మాతో బాబా చాలాసార్లు అన్నారు. కానీ ఈ దఫా బాబా याद रक – I am not this body అన్న మాటలు నా హృదయానికి తాకేలా, బాబా తన సంజ్ఞలతోకాక – తన గొంతుతో చాలా స్పష్టంగా అన్నారని, భావూజీ ఆనాటి రాత్రి మాటలు తన జ్ఞాపకాలుగా చెప్పారు.

**"Although Baba's voice was feeble," Bhau recalled, "the sound was audible and clear, and its intensity and impact very, very forceful. It conveyed so great an impression, that my mind itself neither registered nor questioned the fact that Baba was speaking"**

**"Yes- Baba is not the body" – I said**

**" Don't be anxious" Baba gestured. Don't worry about me.**

**Go to sleep.** బాబా గొంతు చాలా నీరసంగా వుంది. కానీ చాలా స్పష్టంగా

నా చెవులకు బాబా మాటలు వినపడినాయి. నేను కూడా వినయంగా అవును బాబా- నీవు భగవంతుడివి. ఈ శరీరధారివి మాత్రం కాదన్నాను.

ఆందోళన చెందవద్దు.

నా గురించి ఆలోచించకండి. వెళ్ళి నిదురపో- అని తిరిగి బాబా సంజ్ఞలతో తనకు సూచించారని భావూ అన్నారు.

జనవరి 30న బాబా సుమారు నాలుగు గంటలు బాగానే విశ్రాంతి తీసుకున్నారు. ఈడ్పులయితే తరచు తీవ్రంగానే వచ్చాయి. మరో ఏడురోజుల తర్వాత నేను నూరుశాతం బాగవుతాను. ఇక ఆపై ఈ బాధలు నాకుండవు అని బాబా ఏరుచ్‌తో అన్నారు.

జనవరి 31 ఉదయం 7 గంటలకు బాబా పురుషమండలి అందరూ బ్రేక్‌ఫాస్ట్‌కు వెళ్ళమని చెప్పారు. స్త్రీ మండలి మెహెరా- మణి- తదితరులందరూ బాబా సమక్షంలో వున్నారు.

బాబాని అమితంగా ప్రేమించే- స్త్రీ మండలిలోని మెహెరా కానీ, వైద్యులు కానీ- బాబాకు దగ్గరగా వుంటే ఆ క్షణంలో బాబాకు ఎలాంటి ఆరోగ్య సమస్య వుండేది కాదు.

అదే ఆ రోజూ జరిగింది. స్త్రీ మండలి సభ్యులు బాబా గదిని శుభ్రం చేశారు.

అనంతరం 8 గంటల సమయంలో బాబా తన దగ్గరకి మండలి వారినందరినీ పిలిపించారు. బాబా వారందరితో ముచ్చటించారు.

Goher is not responsible for my health. Remember this that, I am God, అని సంజ్ఞలతో మండలి వారిని హెచ్చరించారు.

ఆ తర్వాత తిరిగి తీవ్రమైన ఈడ్పులు వచ్చాయి. డా॥ గోహెర్ ఇంజక్షన్‌లు యివ్వబోతుంటే, బాబా ఆమెను వారిస్తూ- నేను భగంతుడినన్న సంగతి మరచిపోవద్దన్నారు. పాద్రీ హోమియో పిల్స్ ఇచ్చాడు.

పూనేలో వుంటున్న ప్రముఖ వైద్యనిపుణులు డా॥ గిండే కోసం కబురు పంపారు.

కానీ ఆయన సమయానికి రాలేదు. డా॥ గిండే వచ్చాడా? అని బాబా తరచు అడిగారు. మధ్యాహ్నం 12 సమయంలో వచ్చిన తీవ్రమైన ఈడ్పులు బాబాను కుదిపివేశాయి.

దాంతో ఆయన శ్వాస స్తంభించింది.

ఆ తర్వాత 12.40 ని॥ అహ్మద్‌నగర్ నుంచి బాబా కార్యదర్శి- ఆదీ.కె.ఇరానీ, డా॥ గిండే వచ్చారు.

అనేక దఫాలు చర్చలు జరిపాక, మండలి సభ్యులందరూ మెహెరుడ్ని మెహెరాబాద్‌కు - ఆయన ముందుగా నిర్మించుకున్న సమాధి ప్రాంగణానికి తీసుకెళ్ళాలని నిర్ణయించారు. ఈ మేరకు బాబా ప్రేమికులందరికీ టెలిగ్రాంలు పంపారు. పలు దినపత్రికలు ఈ వార్తను విస్తృతంగా ప్రచురించాయి. ఆకాశవాణి, బిబిసి ప్రసార మాధ్యమాలు కూడా తమ వార్తలలో బాబా భౌతిక దేహత్యాగం గురించి ప్రసారం చేశాయి.



సాధారణంగా మానవ మృతదేహాన్ని, శ్వాస ఆగిన తర్వాత కనీసం 20 గంటల్లో సమాధి లేదా ఖననం చేయాలి. ఈ విషయమే ప్రముఖ వైద్యులు డా॥ గిండే ప్రస్తావిస్తూ, ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం 10 గంటలకు బాబాను సమాధిలో వుంచాలని తొందరచేశారు.

ఐతే, బాబా ఆఖరి దర్శనంకోసం దేశం నలుమూలల నుండి ఎందరో ప్రేమికులు వస్తున్నామని, అప్పటిదాకా వేచివుండాలని విజ్ఞప్తులు చేస్తూ- అనేక టెలిగ్రాంలు ట్రస్టువారికి అందాయి. అలాగే ఎందరో విదేశీయులు సయితం తాము బయల్దేరామని, తాము వచ్చేదాకా సమాధి కార్యక్రమాన్ని వాయిదా వేయ్యాల్సిందిగా అభ్యర్థనలు కోకొల్లలుగా వచ్చాయి.

మెహెరాబాద్‌లో డా॥ గిండే మాత్రం ఈ వాయిదా విషయంలో సముఖంగా లేరు.

ఎందరో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఆనాడు అవతారుని దివ్యదర్శనం పొందారు.

ప్రభుత్వ ఆఫీసుల్లో పనిచేసేవారు- సెలవలు వుండీ లేక- తగిన అనుమతి తీసుకోకుండా- కట్టుబట్టలతో హుటాహుటిని మెహెరాబాద్ చేరిన వారెందరో!!

జనవరి నెలలో మెహెరాబాద్‌లో విపరీతమైన చలి. ఉన్ని దుస్తులు వాడకం తక్కువగావుండే తెలుగు ప్రాంతీయుల బాధ వర్ణణాతీతం.

విశాఖ నివాసి శ్రీ త్రినాథ్ రథో గారి విషయానికి వస్తే- ఆయన తరచు చెప్తుంటారు, బాబా కబురు తెలియగానే తాము చిన్నకారు నొకదాన్ని మాట్లాడుకుని మెహెరాబాద్‌కు ప్రయాణమయ్యారన్నారు.

ఐదుగురు ప్రయాణించగల కారది. బాబా ప్రేమికులు మరొకరు తానుకూడా వస్తానన్నారు. ఎవరో ఒకర్ని తగ్గించాలి కదా! దాంతో శ్రీ రథో ఆయన భార్యను నిలిపివేసి, బాబా ప్రేమికునికి స్థానం కల్పించామన్నారు. ఇదొక రకమైన బాబా ప్రేమలో త్యాగం

అన్నా అతిశయోక్తి కాదు. మెహెరాబాద్ చేరారు. బాబా దర్శనం చేసుకున్నాక ఒంటిపైన దుస్తులు మార్చాలని ప్రయత్నించి సూట్‌కేస్ తెరిస్తే – శ్రీమతి రథో గారి చీరలున్నాయి. ఆఖరి నిముషపు ప్రయాణపు తొందరలో తెలియక పెట్టెలు మారాయి. ఆవిడ చీరలతోనే చలికి తట్టుకున్నానని, ఇదొక అవతారుని దివ్యలీలగా భావించానని– శ్రీ త్రినాధ రథో– చెప్పడం– మాకింకా గుర్తుంది.

చిన్న విషయాల్లో కూడా అవతారుని దివ్యలీలను బాబా ప్రేమికులు గమనించాలి.

తన ప్రేమికులందర్నీ అవతారుడు కంటికి రెప్పలా కాపాడతానన్నారు. ఈ విషయంలో ఆయన భక్తులకు – ప్రేమికులకు గల అనుభవాలు ఎన్నో. ఇలా ఆనాడు హుటాహుటిన మెహెరాబాద్‌కు బయల్దేరిన వారి సంఖ్య అసంఖ్యాకం అనొచ్చు.

ఐతే డా॥ గిండే, ఫ్రాన్సిస్ బ్రాబజాన్‌లు త్వరగా బాబా సమాధి కార్యక్రమం ముగించాలని గట్టిగా పట్టుపడుతున్నారు. అంతే పట్టుదలతో మరికొందరు బాబా మండలి సభ్యులు – దూర ప్రాంతాలనుంచి విచ్చేసే బాబా ప్రేమికులకోసం కొంతసేపు నిరీక్షించాలని పట్టపట్టారు. ఏదైతేనేమి వీరి విజ్ఞప్తి చివరాఖరకు అంగీకరించడమైంది

బాబా ముందుగా ప్రకటించినట్లు I will give darshan lying down అన్న మాటలకు అర్థం – మండలి వారికి, బాబా ప్రేమికులకు ఆనాడు అర్థమయింది. ఫిబ్రవరి ఒకటో తేదీన బాబా సమాధి కార్యక్రమం నిర్వహించాలనుకున్నా ఏరోజు కారోజు వాయిదా వేస్తూ– అవతారుడి భక్తుల కోసం, ఆయన ఆఖరి భౌతిక దివ్య దర్శనం కోసం ఏడురోజుల పాటు ఉంచారు. వైద్యులు ఆందోళన చెందినట్లు అవతారుని దేహంలో ఏడురోజులలో ఎలాంటి మార్పు కనపడలేదు. బాబా దేహం చుట్టూతా ఐసుగడ్డలుంచారు. ఆ ఐసుగడ్డలపై వరిపొట్టు చల్లారు. మెహెర్‌బాబా పడుకుని దివ్య దర్శనం ఇస్తున్నట్లుగానే ఆనాటి దృశ్యం చూసిన వారు చెప్తారు.

మెహెరుడి వదనం ఎంతో ప్రశాంతంగా వుంది. ఆయన ముఖ వర్చస్సు పచ్చని పసిడిగా కాంతులీనుతూ వుంది.

అవతారుని ఆఖరి దర్శనం పొందిన కొందరి అదృష్టవంతుల్లో ఈ రచయిత కూడా వున్నాడు. అప్పటికి నా వయస్సు పది సంవత్సరాలు. ఆరవ తరగతి చదువుతున్నట్లు గుర్తు. బాబాని సమాధిలో వుంచిన తర్వాత మూడవ రోజు నుంచి మొదలు ఏడవ రోజు వరకూ– మెహెరాబాద్‌లో బాబా సమాధి దగ్గర మా తల్లిగారైన మల్లాది సుశీలాకృష్ణతో కల్సిఉండే అవకాశం ఆనాడు అవతారుడు కల్గించాడు. అవతారుని ఆ దివ్య మంగళ స్వరూపంలో ఏడవ రోజున కూడా ఎలాంటి మార్పు రాలేదు.

బాబావారి కడపటి భౌతిక దర్శనార్థం దేశం నలుమూలలనుంచి వచ్చే వారి సంఖ్య వేలల్లో ఉంది. ఈ మాదిరిగా మెహెరాబాద్‌కు బాబా రాకతో – ఒక్కసారి అక్కడి గ్రామీణ వాతావరణంలో ఎంతో మార్పు వచ్చింది. రోడ్డు ప్రక్కన పలు టీ స్టాళ్ళు వెలిసాయి.

ఆ ఏడు రోజులు – మెహెరాబాద్‌లో రైళ్ళు ఆగాయి. అనేక ప్రాంతాల నుంచి వచ్చే బాబా ప్రేమికులను అక్కడ దించి, వారికి అభివాదం చేసేలాగ గట్టి కూత పెట్టుకుంటూ రైళ్ళు ముందుకు సాగాయి. అప్పట్లో మెహెరాబాద్‌లో కరెంటు లేదు. రాత్రిపూట పూర్ణచంద్రుని కాంతులతో ప్రశాంతంగా ఆ పరిసరాలున్నాయి. విజయవాడ ప్రేమికులు శ్రీ చింతా సర్వారావు, శ్రీ మాజేటి రామ్మోహనరావులు రెండు/మూడవ రోజున మెహెరాబాద్‌లో అడుగిడుతూనే అహ్మద్‌నగర్ నుండి పవర్ జనరేటర్ తెప్పించి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. అనంతరం ప్రేమికుల సౌకర్యార్థం షామియానాల ఏర్పాటు జరిగింది. వాటిల్లోనే ప్రేమికులు భజనలు– కీర్తనలు హృదయాంతరాలలోని ఆర్తనాదాల్ని ఆలాపనగా రాత్రి–పగలు జరిగాయి. మొట్టమొదటిగా వచ్చిన విదేశీ ప్రేమికుడు డాన్–ఇ–స్టీవెన్స్. ఆ తర్వాత హరికెన్మోర్, ఆదీ జూనియర్, రిక్ బాప్ మాన్, ఇలా పలువురు ఫిబ్రవరి 4 కల్లా మెహెరాబాద్ బాబా సమాధి ప్రాంగణానికి చేరారు.

ఎంతో వేదనతో, ఆవేదనతో మెహెరాబాద్ చేరినవారు కళ్ళనిండా నీళ్ళునింపుకుని అవతారుడ్ని దర్శించుకున్నారు. అవతారుని దర్శనం చేసుకున్నాక కొందరు తెలియని ఆనందం అనుభవించారు. మరి కొందరి రోదన అనంతంగానే వుంది. ఆ ఏడ్రోజులూ వారి బాధ వర్ణణాతీతం. మనస్తాపంతో స్పృహకోల్పోయిన వారూ ఉన్నారు.

ఆ ఏడురోజులలో బాబా దేహంలో ఎలాంటి మార్పు కనపడలేదు. బాబా చాలా ప్రశాంతంగా నిదురపోతున్నట్లే అగుపించారు. హరికెన్‌మోర్ బాబా ప్రార్థనలు 7 గం॥లకు ప్రతిరోజు ఉదయం పఠించారు. అలాగే, కేశవనారాయణ్ నిగం– మెహెర్ చాలీసా చదివాడు. బాబా ట్రస్టు విచ్చేసే ప్రేమికులకు కనీస సౌకర్యాలు కల్పించలేక పోతున్నామని, అందుకు తామెంతో చింతిస్తున్నామన్నారు. అందుకు తమదే పూర్తి బాధ్యతగా పేర్కొంటూ, బాబాని దర్శించుకున్న వారందరూ దయచేసి వారి వారి స్వగ్రామాలకు తిరిగి వెళ్ళమని విజ్ఞప్తులు చేసారు.

ఐతే, ఎవరు వెళ్తారు. బాబా సమాధి కార్యక్రమం పూర్తయ్యే వరకూ ఎవరూ అక్కడ్నుంచి కదలడానికి సుతారామం సుముఖత చూపలేదు. మెహెరుని దేహం decomposition అయ్యే పరిస్థితిలో సమాధి కార్యక్రమం చేపట్టాలని, డా॥ గోహెర్ పరీక్ష చేస్తున్నారని, ఈ మేరకు ప్రతిరోజూ ట్రస్టు వారు మైకులో ప్రకటనలు చేసేవారు. ముందుగా బాబాని ఏడురోజులు అలా సమాధిలో ఉంచుతారని ఎవరూ ఊహించలేదు. ఐతే, తమాషాగా అవతారుని భౌతిక దేహంలో ఎలాంటి మార్పులు లేకపోవడంతో, దూర ప్రాంతాలనుంచి అనేక వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రేమికులకోసం, వారికి వీలుగా– బాబా సమాధిని ఏరోజుకారోజు వాయిదా వేస్తూ వచ్చారు.

"ఈ భౌతిక బాధలకు రాబోయే 7 రోజులలో తాను పూర్తిగా దూరమవుతానని బాబా

పలుమార్లు హెచ్చరించారు". ఈ మాటలనే మండలి సభ్యులు బాబా సందేశంగా తీసుకుని 1969 ఫిబ్రవరి 7 శుక్రవారం మ॥ 12.15 ని॥ సమాధి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. మరోవిశేషం, జొరాస్టరు క్యాలెండర్ ప్రకారం అవతారుని జన్మదినం ఫిబ్రవరి 7 అయింది.

ఫిబ్రవరి 7 ఉ॥ 4.30 కల్లా అందరూ బాబా సమాధిని చేరారు.

సరిగ్గా ఐదు గంటలకు మండలి వారితోసహా కొన్ని వేలమంది ఆ ప్రాంగణంలో వున్నారు. **"సచ్చితానంద పరమానంద- మెహెర్‌బాబా విజ్ఞానంద"** నామ సంకీర్తన, నిరంతరంగా జరిగింది. ఆ రోజున తెల్లారేసరికే వేలాది భక్తులు సమాధి వద్ద క్యూలు కట్టారు. కొందరికి రెండు నిముషాలపాటు సమాధిలో కూర్చునే అవకాశంకూడా ట్రస్టు కల్పించింది.

ఫిబ్రవరి 7 మధ్యాహ్నం 12.15 ని॥ బాబా సమాధి అవుతున్నారని స్థానిక దిన పత్రికలు ముందుగానే విస్తృత ప్రచారం యిచ్చాయి.

దాంతో దగ్గర్లోని ప్రజలు సయితం తండోపతండాలుగా బాబా సమాధి ప్రాంగణానికి విచ్చేసారు.

మహ్మద్ మస్తుని కూడా బాబా దర్శనార్థం పాద్రి - సిద్దూలు స్వయంగా తీసుకొచ్చి- అవతారుని దర్శనం యిప్పించి, తిరిగి ఆయన ఉండే గదికి తీసుకెళ్ళారు. సరిగ్గా మ॥ 12 గం హరికెన్‌మోర్ పర్వద్విగార్, పశ్చాత్తాప ప్రార్థనలను తన సహజ ధోరణిలో ఉద్వేగంగా- బిగ్గరగా చదివారు. మ॥ 12.15 ని॥ బాబా సమాధి కార్యక్రమం ప్రారంభించారు. అందరికీ అవతారుని సమాధిపై **'మృత్తిక'** చల్లే అవకాశం కల్పించారు. అనంతరం అవతారుని భౌతిక దర్శనభాగ్యం సా॥ 5 గంటలకు పూర్తిగా దూరమయింది. ఏడు రంగుల అవతారుని పతాకంతో బాబా సమాధి చేసిన ప్రాంతాన్ని కప్పారు. అనంతరం, బాబా స్త్రీ మండలి పుష్పగుచ్ఛాలు వుంచారు.

ఆ పిదప బరువైన హృదయాలతో బాబా ప్రేమికులు మెహెరాబాద్ నుంచి తమ స్వస్థలాలకు తిరిగి వెళ్ళారు. నాటినుండీ ప్రతి ఏటా జనవరి 31న అవతారుని అమరతిథి బాబా ప్రేమికులు ఘనంగా జరుపుకుంటున్నారు. పవిత్ర అమరతిథిలో పాల్గొనేందుకు వేలాది బాబా ప్రేమికులు మెహెరాబాద్‌కు తరలి వెళ్తున్నారు.

అలా మెహెరాబాద్‌కు వెళ్ళే వారందరికీ ఒక ముఖ్యమైన సూచన-

మెహెరాబాద్‌లో బాబా సమాధిని దర్శించుకుని మెహెర్‌బాబాని తమ మనస్సునిండా నింపుకుని నేరుగా మీ ఇళ్ళకు వెళ్ళవల్సింది.

ఇది అవతార్ మెహెర్‌బాబా తన ప్రేమికులకిచ్చిన ఆదేశం!!

# కొల్లు రత్నం బాబాలో ఐక్యం



శ్రీమతి కొల్లు రత్నం (85), సామంతకుర్రు గ్రామం, అమలాపురం దగ్గర, తూర్పు గోదావరి జిల్లా, స్వల్ప అస్వస్థతతో 06.12.12న బాబాలో ఐక్యమయ్యారు. బాబా నామం స్మరిస్తూ ఆమె అంత్యక్రియలు నిర్వహించామని ఆమె కుమారుడు శ్రీ ధర్మరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

# మెహెర్‌బాబా ప్రవచనములు

జూబ్లీ హిల్సులోని బాబా సెంటర్‌లో 23.11.2012, ఆదివారం,ఉ.10.30 నుండి 12 దాకా మెహెర్‌బాబా వారి ప్రవచనములపై ప్రత్యేక గోష్ఠి ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి శ్రీ రాజేంద్ర మెహెర్ ఒక ప్రకటనలో తెలిపారు. **గత కొన్ని నెలలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం బాబా జన్మదినోత్సవాల దృష్ట్యా ప్రస్తుతానికి వాయిదావేస్తున్నట్లు, తిరిగి మార్చి 2013 నుండి కొనసాగించగలమన్నారు.**

# నేస్తం ! ఆనందాల హరివిల్లు !!



బాబా ప్రేమికులు శ్రీమతి శ్రీ కుబేర్ రాజ్, చెన్నై, ఇటీవల రాష్ట్ర గవర్నరు దంపతులను హైదరాబాద్‌లోని రాజభవన్‌లో లాంఛనంగా కలుసుకున్నారు. గవర్నరు శ్రీ నరసింహన్‌తో కలిసి తాను స్కూలు ఫైనల్ దాకా మద్రాసులో చదువుకున్నానని శ్రీ కుబేర్ రాజు అన్నారు. కాలాలకతీతంగా స్నేహం మాధుర్యాన్ని పెంచుతుంది కదా! అన్నారు శ్రీ కుబేర్.

# తెలుగువారి వసతి గృహం

**మెహెరాబాద్‌లోని ఆంధ్రా రెస్ట్‌హౌసు అమరతిథికి విచ్చేసే బాబా ప్రేమికుల సౌకర్యార్థం సిద్ధంగా వుంది.** గెస్టు హౌసులో 400 మందికి పైగా భోజన, బస ఏర్పాటు చేశామని కార్యదర్శి శ్రీ వై.యస్.రావ్ ఒక ప్రకటనలో తెలిపారు.

2012 జూలై 10 తర్వాత రెస్టు హౌసులోని 3వ అంతస్తులో సుమారు 150 మందికి వసతి కల్పించేలాగా చేపట్టిన పనులన్నీ ఇటీవల పూర్తయ్యాయి. 65 అడుగుల పొడవు, 29 అడుగుల వెడల్పులో గల ఈ విశాలమైన గదిలో 2"×2" సైజుగల విట్రిఫైడ్ టైల్సు ఏర్పాటు చేశారు. ఈ టైల్సుపై ఆకుపచ్చని దళసరి కార్పెట్లు పరచనున్నారు. రెస్టుహౌసులోని గదులన్నింటిలో ఫ్యాన్లు, నిలువెత్తు అల్మారాలు, ముఖం చూసుకునే అద్దాలు, స్త్రీ – పురుషులకు విడివిడిగా బాత్‌రూంలు ఏర్పాటుచేశారు. మెహెరాబాద్‌లో అమరతిథికి హాజరయ్యేందుకు విచ్చేసే బాబా ప్రేమికులందరికీ, వయస్సులో పెద్దవారికి ముఖ్యంగా ఇక్కడున్న ఆంధ్రా రెస్టుహౌసు అవతారుడు కల్పించిన చక్కని సౌకర్యం. రెస్టుహౌసులో కరెంటు పోతే, జనరేటర్ ఏర్పాటు కూడా వుంది. అమరతిథి రోజుల్లో అంటే జనవరి 30 ఉదయం నుండీ ఫిబ్రవరి 2 దాకా ఆంధ్రా రెస్టుహౌసు నుండి బాబా సమాధి వరకూ ఉచితంగా 10 మంది ప్రయాణించే వీలున్న ఆటో సౌకర్యం ఏర్పాటు చేశారు. అమరితిధి సందర్భంగా ఆంధ్రా రెస్టు హౌసులో బస ఏర్పాటులో జీవిత సభ్యులకు (భార్యా,భర్తలకు మాత్రం) ప్రాధాన్యత ఇవ్వవలెనని నిర్ణయించామని, జీవిత సభ్యులు తమ రాక గురించి **10-1-2013** లోగా కార్యదర్శి, ఆంధ్రా రెస్టు హౌసుకు తెలియజేయాల్సిందిగా శ్రీ రావు కోరుతున్నారు. ఇతరులు **31.12.2013** లోగా తెలియజేసిన వీలున్నంత వరకూ తగిన సౌకర్యం కల్పించగలమన్నారు. మరిన్ని వివరాలకు శ్రీ వై.యస్. రావు, ఫోన్- **09848 11671 లేదా 09011751910** సంప్రదించగలరు. ఆంధ్రా రెస్టు హౌసులో జీవిత సభ్యులుగా నమోదు కొరకు మరో 18 మందికి మాత్రం అవకాశం ఉందని, జీవిత సభ్యత్వం **రూ. 25,000** ఒకటి రెండు వాయిదాలలో రెండు నెలల వ్యవధిలో చెల్లించవచ్చని శ్రీ రావు తెలిపారు. ఆసక్తిగలవారు తగిన విరాళాలు అందజేసి రెస్టుహౌసు ప్రగతికి సహకరించాలని ఆయన కోరారు. రెండవ అంతస్తులో నిర్మించిన కాటేజీలలో ఒకటి అమ్మకానికి సిద్ధంగా వుందని, ఆసక్తిగలవారు కార్యదర్శిని సంప్రదించాలని ఆయన కోరారు.

**నీటి ఎద్దడి**

ప్రస్తుతానికి రెస్టు హౌసులో తీవ్ర మంచి నీటి ఎద్దడి వుంది. రెస్టుహౌసు ప్రారంభించిన రోజు నుండీ (2009) ఇటీవల 2012 జూన్ 16 దాకా బాబా ట్రస్టు మంచినీటి సౌకర్యం అందజేసారు. కానీ, నేడు వారు ఆ సౌకర్యాన్ని సంపూర్ణంగా నిలిపివేశారు. దాంతో

ప్రైవేటు నీటి ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేసి విచ్చేసే బాబా భక్తులకు నీటి సరఫరా చేస్తున్నామని గమనించి, నీటిని వృధా చేయకుండా నిర్వాహకులతో సహకరించాలని మనవి చేస్తున్నానని శ్రీ రావు అన్నారు.

**బాబా ట్రస్టు ఒక లేఖలో**

కాగా, సరైన వర్షాలు లేని కారణంగా తీవ్ర మంచి నీటి ఎద్దడిని తామూ ఎదుర్కొంటున్నామని, ఇందుకు భారీ మొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నామని, ఈ పరిస్థితుల్లో ఆంధ్రా రెస్టుహౌసుకు మంచినీటి సరఫరా సాధ్యం కాదని, బాబా ట్రస్టు సభ్యులు ఒక లేఖలో తెలియజేసారని శ్రీ రావు అన్నారు. ట్రస్టు పరిధిలో వున్న బాబా ప్రేమికులందరికీ మంచినీటి సౌకర్యం కల్పించడానికి మేం ప్రాధాన్యత ఇస్తాం. మంచినీటి పరిస్థితి మెరుగుపడటంతో 2012 అక్టోబరు నుండి మానవతా దృష్ట్యా స్థానిక ఆరంగాం గ్రామస్తులకు కూడా రోజుకు మూడుగంటల చొప్పున నీటి సరఫరా చేస్తున్నాం. ఈ ఏడాది మంచినీటి కోసం సుమారు రు 20 లక్షల మేరకు నిధులు ఖర్చు చేసాం. మెహెరాబాద్‌లో ఆంధ్రా రెస్టుహౌసు నిర్మాణానికి ముందు నుండీ వుంటున్న మీకు ఇక్కడి పరిస్థితులు బాగా తెలుసు కాబట్టి తరచు మంచినీటికోసం ఎలాంటి విజ్ఞప్తులు చేయొద్దని పైన పేర్కొన్న లేఖలో ట్రస్టు చాలా స్పష్టంగా తెలియజేసింది. ఐతే, ఆంధ్రా రెస్టుహౌసులో వుండేవారు కూడా బాబా ప్రేమికులే తప్ప అన్యులెవరూ కాదు కాబట్టి, కనీసం రోజుకి అరగంటసేపయినా నీటి సరఫరా పునరుద్దరించాలని ట్రస్టువారిని మరోమారు తాను అభ్యర్థించినట్లు శ్రీ వై.యస్.రావు తెలిపారు. నీటి సరఫరా రద్దు చేయడానికి గల ప్రధాన కారణం 2012 జూన్ నెలలో ఎండాకాలంలో రెస్టుహౌసును కూడా డి-హాస్టలు మాదిరి తాత్కాలికంగా మూసివేయమని ట్రస్టు సభ్యులు సూచించారు. కానీ ఆ సమయంలో విచ్చేసే కొద్దిపాటి బాబా ప్రేమికులు ఇబ్బంది పడరాదన్న ఉద్దేశ్యంతో రెస్టు హౌసును కొనసాగించామని, దానిని వారు అపార్థం చేసుకుని, తననిలా ఇబ్బంది పెడుతున్నారని శ్రీ రావు అన్నారు.

**ఏది ఏమైనా బాబా ప్రేమికులు అందజేసిన విరాళాలతో కొనుగోలు చేసిన మంచి నీటిని ఉదారంగా స్థానిక గ్రామస్తులెందరికో రోజుకి మూడు గంటల చొప్పున అందజేస్తున్న పెద్దలు, అడపాదడపా బాబా కోసం వచ్చిపోయే బాబా ప్రేమికులకు మాత్రమే వసతి కల్పిస్తున్న ఆంధ్రా రెస్టుహౌసుకు కనీసం రోజుకు కొన్ని నిముషాలపాటు నీటి సరఫరాను బాబా ట్రస్టు పునరుద్దరించాని పలువురు బాబా ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు. లేనిపక్షంలో ఇది ట్రస్టువారి పక్షపాత ధోరణికి నిదర్శనం కాగలదన్నారు.**

ఆంధ్రా రెస్టు హౌసు ఫుల్ కెపాసిటీ 400 మంది. కానీ అమరతిథి, మౌనదినం రోజుల్లో మాత్రమే వరుసగా మూడురోజులు రెస్టుహౌసు పూర్తిగా నిండుతుంది. ఇతర రోజుల్లో సగటున 10 మంది మాత్రమే ఉంటారు. ఎలాంటి ప్రాంతీయ బేధాభిప్రాయం లేకుండా బాబా ప్రేమికులందరికీ, ప్రతి ఫలాపేక్ష ఆశించకుండా, రేయింపగళ్లు అన్ని వేళలా, ఆంధ్రా రెస్టుహౌసు వసతి కల్పిస్తోందని ట్రస్టువారు గమనించాలని పలువురు బాబా ప్రేమికులు కోరుతున్నారు. **పాఠకులు స్పందించ గలరు!!**

# సర్వధర్మాన్ పరిత్యజ్య...




హమీర్‌పూర్ జిల్లాకు చెందిన బాబా ప్రేమికుడు–శ్రీ కేశవ్ నారాయణ్ నిగం తన జీవిత చరిత్రను ఇంగ్లీషులో **మై లైఫ్ స్టోరీ విత్ అవతార్ మెహెర్‌బాబా** పేరుతో 1960వ దశకంలో గ్రంధస్తం చేశారు. ఇంగ్లీషులో వున్న ఈ పుస్తకాన్ని తెలుగులో **సర్వధర్మాన్ పరిత్యజ్య** శీర్షికతో మెహెర్‌బాబా పత్రిక తరపున ప్రచురించి 2012 జూన్‌లో విడుదల చేయడమైంది.

మేను పులకరింపజేసే అనేక వాస్తవ జీవిత సంఘటనలు ఈ రచనలో కనిపిస్తాయి. కేశవ్‌జీ తన జీవితంలో అనుభవించిన అనేక ఉద్ధాన పతనాలను ఆసాంతం చదివిన పాఠకులు ప్రతి పదంలో తమ కళ్ళలో నీళ్ళు చిప్పరిల్లాయని చెప్పారు. బాబా ప్రేమికులందరికీ కేశవ్‌జీ ఆదర్శం. ప్రతిఒక్కరూ తప్పక చదవాల్సిన గ్రంధం, ప్రతి ఇంటా ఉండాల్సిన పుస్తకం..**సర్వధర్మాన్ పరిత్యజ్య.. వెల..రూ. 50. ప్రాప్తిస్థానం..కేరాఫ్ ఎడిటర్, మెహెర్‌బాబా మాస పత్రిక.**

# హెల్ప్ లైన్

మెహెర్‌బాబా పత్రికను ప్రతినెలా 19 లేదా 20 తేదీలలో సికింద్రాబాద్‌లో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీ నాటికి పత్రిక మీ ముంగిట వుంటుంది. పత్రిక అందుటలో ఆలస్యమైతే శ్రీ వి. ఆర్. కె. శాస్త్రి, హైదరాబాద్ (98492-42284), లేదా శ్రీ కాగిత రామ్ (99481 28207) లను సంప్రదించగలరు. మీ వార్షిక, జీవిత సభ్యత్వం సక్రమంగా చెల్లించి సహకరించవల్సింది.

గత రెండేళ్ళుగా వార్షిక సభ్యత్వం చెల్లించని సభ్యుల చిరునామాలను 2013 జనవరి నుండి తొలిగించవలెనని నిర్ణయించడమైంది.

**అలాగే, జీవితసభ్యత్వంలో రూ 500 మాత్రమే చెల్లించినవారు కూడా 2013 జనవరి 31లోగా వారి బాకీ నగదు రూ 500 వెంటనే చెల్లించవలెనని మనవి.**

**కానిపక్షంలో 2013 ఫిబ్రవరి నుండి వారు చెల్లించిన నగదును వార్షిక సభ్యత్వం క్రింద జమ చేసుకోవలెనని నిర్ణయించడమైంది.**

**దయచేసి బాబా ప్రేమికులు సహకరించగలరు.**



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

**ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ**

*(గత సంచిక తరువాయి)*

ఇప్పటి వరకు అంటే 1929 వరకు ఫ్యామిలీ క్వార్టర్ల కోసం స్వంత ఇళ్ళు లేవు ఆరంగావ్‌లో. భార్య పిల్లలతోనో, తల్లితోనో వుంటున్న మండలివారి మకాం అద్దె ఇళ్ళలోనే. ఈ ఇళ్ళని కొనేస్తే బాగుంటుందన్న ఆలోచన వచ్చింది చాలాసార్లు. వెయ్యి రూపాయలిస్తాను, అమ్ముతానంటే అన్నారు బాబావారొకసారి. ఇంటి యజమానురాలు మీ డబ్బు నాకక్కర్లేదు. మా ఇల్లు అమ్మను ఎవరికీ అంది. సరే ఏం చేస్తామని ఇల్లుకొనే ఆలోచనని విరమించుకొన్నారు బాబా. మళ్ళీ దరిమిలా అమ్మకం ప్రస్తావనకి వస్తే, ఈసారి 1500 రూపాయలు ఇస్తామన్నారు. అయినా అమ్మనంది ఆ ఇల్లాలు. మరి ఏమయిందో ఏమోకాని, ఫిబ్రవరి 21వ తేదీన ఇల్లు అమ్ముతానంది. ఆ వేళ బాబావారి దగ్గరకి వచ్చింది. నా ఇల్లు అమ్మేస్తాను బాబా మీకు. నాకేమీ పెద్ద ఆశ లేదు. 500 రూపాయలు ఇస్తేచాలు అంది. వెంటనే అడిగిన డబ్బు ఇచ్చారు. బాబావారి పేర ఆ ఇల్లు రిజిస్టరు అయింది. ఆరంగావ్‌లో బాబావారి మొదటి స్థిరాస్తి ఇదే.

ఫిబ్రవరి 22వ తేదీన స్కూలు తెరిచారు. గత వారం రోజులుగా స్కూలుకి శలవు ఇచ్చారు. బాబావారి జన్మదినం సందర్భంగా పిల్లలకి ఇచ్చిన ఆటవిడుపు ఇది. స్కూలు మళ్ళా మొదలయింది. ఆ వేళ నుంచి బాబావారే స్వయంగా బాలురకి స్నానం చేయిస్తున్నారు. వాళ్ళ బట్టల్ని వుతికారు. వాళ్ళ గదులు చీపురుతో శుభ్రంగా వూడ్చారు. ప్లీడరు, కరీం, బాబావారికి సహాయకులు. బాబావారి తమ్ముడు జాల్ కూడా ఓ చేయి వేసేవాడు, ఇంతకీ ఈ ముగ్గురూ బాబావారి బాధ్యతని తమ భుజాలపై వేసుకొన్నారనుకొంటారా? అబ్బే అదేం లేదు. నీళ్ళు కాచడం, బక్కెట్లలో నింపడం, స్నానానికి రెడీ చేయడం వీళ్ళ వంతు. స్నానం మాత్రం బాబావారే చేయించేవారు. మీరెవరూ వద్దు, నేనే చేస్తా ఈ పని అనేవారు.

మెహెర్జీకి పర్షియాలో పని దొరికింది. నెలకి అరవై రూపాయలు ఇస్తాను, నా దగ్గర పని చేస్తావా అన్నాడట ఓ షావుకారు. సరే నన్నాడు కానీ బాబా అనుమతి అవసరమన్నాడు. దాన్దేమంది, మీ బాబాని అడిగి మరీ చేరు నా పనిలో అన్నాడు ఆ పెద్దమనిషి. బాబావారికీ సంగతి చెప్తామని, మెహెర్జీ ఫిబ్రవరి నెలాఖరులో వచ్చాడు మెహెరాబాద్‌కి. అతని మాట ఆసాంతం విన్నాక, బాబావారు చెప్పారు! - ఆ ఉద్యోగంలో చేరవద్దన్నారు.

మెహెర్జీ ఆ మాట షావుకారు చెవిని వేశాడు. మరిచిపోయాడా సంగతి. కానీ షావుకారు మెహెర్జీని వదల్లేదు. మళ్ళీ కబురుపెట్టాడు. అప్పుడు అరవై రూపాయలు ఇస్తానన్నాను. ఇప్పుడు ఎక్కువ ఇస్తా, ఎంతలేదన్నా రెట్టింపు జీతం ఇస్తాను వస్తారా పర్షియాలో పనికి అని ఆ షావుకారు మళ్ళా కబురు పంపాడు. ఈ సంగతి బాబాకి చెప్పాడు మెహెర్జీ. 'మంచిది వెళ్ళిరా' అన్నారు బాబా.

"నువ్వు వెళ్ళవచ్చు కొత్త ఉద్యోగానికి. నేను నీ వెనకే వుంటా అండగా", అని బాబావారు చెప్పాక కొండంత ధైర్యం వచ్చింది మెహెర్జీకి. వెంటనే పర్షియాకి కదిలాడు. వెళ్ళింది చిన్న ఉద్యోగానికే. కానీ 16 ఏళ్ళకి సంపన్న వ్యాపారస్థుడిగా తిరిగి వచ్చాడు.

ఫిబ్రవరి 24వ తేదీన రష్యన్ సాధువు లీక్‌గారి ప్రస్తావన వచ్చింది. అసలు సిసలైన మనిషి ఈ రష్యన్ అన్నారు బాబా. అతనంటే నాకెంతో గౌరవం, ఇష్టం అన్నారు. మెరిడిత్ స్టార్‌కీ, లీక్‌కీ పోలికే లేదు అన్నారు. ఇతనెక్కడ అతగాడు ఎక్కడ. ఇద్దరూ భిన్న ధృవాలు. ఇద్దరికీ పొంతనే లేదు అని చెప్పారు. స్టార్ వల్లనే లీక్ ఇక్కడకు వచ్చాడనుకోండి. అలా అని దొర గారిని అందలం ఎక్కించనక్కర్లేదు. ఆయన కేవలం నిమిత్తమాత్రుడు ఈ విషయంలో అని చెప్పారు. తాము ఎప్పుడూ చెప్పే సర్కిల్‌లోని వ్యక్తి లీక్ అని అన్నారు. "అసలు సిసలైనవాడు వస్తాడు. కాని వాడు పోతాడు" అని వ్యాఖ్యానించారు.

ఫిబ్రవరి ఆఖరివారంలో గేనూ చమార్‌కి నిమోనియా వచ్చింది. వీడు మెహెరాశ్రమంలో చదువుకొంటున్న కుర్రాడు. రాత్రి పగలు బాబావారే వాడ్ని కంటికి రెప్పలా చూశారు. మంచి వైద్యం చేయించారు. దగ్గరుండి మందులు ఇచ్చారు. త్వరగా కోలుకొంటాడనుకొంటూంటే, పరిస్థితి విషమించింది. బాబావారు వాడిని వెంటనే సమాధి గొయ్యి గదికి మార్చారు. రోజూ ప్రొద్దుట ఏడింటికో, ఎనిమిదింటికో కొండపైకి బాబావారు వచ్చేవారు. వెంటనే సమాధి గొయ్యి గదికి వెళ్ళి గేనుని పలకరించేవారు. వాడు అపస్మారకంగా నీరసంగా పడివున్నట్లు వున్నా, బాబా కనబడగానే, ఎదురు వెళ్ళేవాడు. ప్రభువు పాదాలపై తల పెట్టేవాడు. కరుణామయుడు తల నిమురుతూ ధైర్యం చెప్పేవారు.

బాబా ఆజ్ఞ మేరకి సిద్ధూ, సబ్నిస్, ఆ కుర్రాడి దగ్గర వుంటున్నారు. పరిస్థితి విషమించగానే తండ్రికి కబురుపంపారు. అతగాడు హుటాహుటిన వచ్చాడు. వెంట ఒకరిద్దరు బంధువులు వచ్చారు. మా కుర్రాడిని తీసుకుపోతానన్నాడు. బాబావారెంతగా చెప్పినా పట్టు వదల్లేదు. సరే, ఇహ లాభంలేదని బాబావారు టాక్సీ ఏర్పాటుచేయమన్నారు. టాక్సీని పిలవటానికి పెసూ వెళ్ళాడు. టాక్సీ రాగానే గెనూని అందులో కూర్చోపెట్టండి. అంతేకాని పిల్లాడిని ఇక్కడే వుంచకూడదా అంటూ ప్రాధేయపడకండి అని స్పష్టం చేశారు.

కానీ పెస్సూ, సిద్దూ ఆ పనే చేశారు, టాక్సీ వచ్చాక. ఎందుకు తీసుకుపోతావయ్యా ఇంటికి కుర్రాడిని, వాడికి మంచి వైద్యం జరుగుతోంది ఇక్కడ. బాబావారే స్వయంగా వాడి ఆలనా పాలనా చూస్తున్నారని చెప్పారు. తండ్రి మనస్సు మారలేదు కానీ, అతనితో

వచ్చిన బంధువుకి వీళ్ళ మాటలు నచ్చాయి. ప్రయాణం అంటే ఒళ్ళు హూనమవుతుంది. ఇక్కడ మంచి వైద్యమే చేయిస్తున్నారు కదా, నా మాట విని గేనూని ఇక్కడే వుండనీయి అన్నాడు. ఏకళనున్నాడో మొత్తానికి సరేనన్నాడు గేనూ తండ్రి.

మాట బాబావారి చెవిని వేయాలి. బాబావారు సంతోషిస్తారు అనుకున్నారు పెసూ, సిద్దూ. కానీ బాబావారి దగ్గర వాళ్ళకి చుక్క ఎదురైంది. అక్షింతలు పడ్డాయి. నేను చెప్పింది ఏమిటి, మీరు చేసింది ఏమిటి అని నిలదీశారు. టాక్సీ రాగానే గెనూని పంపేయమని నేను చెపితే మీరు చేసిన నిర్వాకం ఇదా! నాకు చెప్పటం దేనికి, మీ ఇష్టం వచ్చినట్లు చేశాక. నా మాట ఖాతరు చేయక పోయాక అని కొంచెం గట్టిగానే కోపడ్డారు.

పాపం – పెసూ, సిద్దూ ఏం చేస్తారు. సిగ్గుతో తలదించుకున్నారు. పెద్ద పొరపాటే జరిగింది. ఏదో పాపం పిల్లాడు, వాడికి మంచి చేయాలి అనుకొన్నామే తప్ప, బాబావారి మాట మరచిపోయారు. తప్పు తెలిసింది. లెంపలేసుకొన్నారు మనస్సులోనే. మళ్ళీ ఇలా చేయకూడదనుకొన్నారు.

బాబా వీళ్ళని కోపంతో చివాట్లు పెడ్తుంటే గెనూ తండ్రి లోపలికి వచ్చాడు. క్షమించమని కోరాడు. మా పిల్లాడిని ఇక్కడే మెహెరాబాద్‌లో మీ దగ్గర వుంటాడు. కాదనకండి బాబా అని ప్రాధేయపడ్డాడు.

ఆ సమయం దాటిపోయిందన్నారు బాబా. గేనూని ఇక్కడే వుంచాలనుకొంటే వుంచు. అది నీ ఇష్టం. వాడికి ఇక్కడ ఏమయినా నాకేమీ పట్టదు. వాడు ఇక్కడ వుంటే వాడికి ఏం జరిగినా నీదే బాధ్యత. నాది కాదు. గేనూతో బంధాన్ని తెగతెంపులు చేసుకొన్నాను. ఇక్కడ వాడికి మంచి వైద్యం దొరుకుతుంది. శ్రద్ధగా చూస్తారు. కానీ నాకు మాత్రం ఎలాంటి బరువు బాధ్యత వుండవు వాడి విషయంలో అని బాబావారు చెంపచెళ్ళుమనేట్లు చెప్పారు.

తన దుందుడుకు తనం వల్ల బాబావారికి కోపం వచ్చిందని గ్రహించాడు. తప్పు సరిదిద్దుకోవాలంటే ఇక్కడే మెహెరాబాద్‌లో వుంచేయాలనిపించింది. వాడి పూర్తి బాధ్యత నాదే ఇక్కడ వున్నా అని ఒప్పుకొన్నాడు. అలా అయితే గేనూ ఇక్కడ వుండవచ్చు అన్నారు బాబా.

ఇంతకాలం వాడిని రోజుకి నాలుగు – ఐదుసార్లు చూస్తున్న బాబావారు, ఈవేళ వాడి గదిలోకి ఒక్కసారి కూడా తొంగి చూడలేదు.

ఫిబ్రవరి 24వ తేదీ అర్ధరాత్రి గేనూ కన్నుమూశాడు. వాడి తండ్రి కన్నీరు మున్నీరుగా ఏడ్చాడు. నా తప్పు వల్ల వీడి ప్రాణం పోయింది. బాబావారి మాట విని వుంటే, పిల్లాడు దక్కివుండేవాడని కుమిలిపోయాడు. గేనూ మరణంతో పెసూ, సిద్దూలకి కూడా బుద్ధి వచ్చింది. బాబావారి మాటల్ని వినాలి. శ్రీవారి ఆదేశాలని తు.చ తప్పకుండా, యథాతథంగా పాటించాలి అని తెలిసింది. అయ్యో, బాబావారి మాటని పెడచెవిని పెట్టి, పెద్ద పొరపాటు

చేశామని పశ్చాతాపపడ్డారు. గేనూ జయించాడు కానీ, వాడి తండ్రి, పెసూ, సిద్దూ ఓడిపోయారన్నారు బాబా. 'గేనూ నాతోనే వున్నాడు. వాడికి స్వేచ్ఛ ప్రసాదించాను. ఇహ జన్మలేదు వాడికి, ముక్తి లభించింది అని బాబావారు చెప్పారు దరిమిలా.

బాబా నామస్మరణచేస్తూ ఆఖరి శ్వాస వదిలాడు గేనూ, బాబాని గొంతెత్తి పిలిచాడు. అతని ఆత్మ లీనమయింది దేవునిలో.

జీవిత గమ్యం – బ్రహ్మైక్యం, బాబా నామస్మరణచేస్తూ ఆఖరి శ్వాస విడిచిన గేనూ బ్రహ్మైక్యం పొందాడు. అతని చావు మాత్రం, తండ్రికీ, పెసూ, సిద్దూలకీ చక్కని గుణపాఠం. జీవితాంతం మరచిపోలేరు వీళ్ళు.

గేనూ చావు బాలుర ఆశ్రమం మూసేయడానికి దారితీస్తుందా అన్న శంక పట్టుకొంది కొంతమందికి. ఎందుకంటే ప్రేమాశ్రమం, మెహెరాశ్రమంలని మూసేయాలన్న ఆలోచన బాబావారికుంది. పిల్లల్ని ఇంటికి పంపేయమని బాబావారే స్వయంగా చెప్పారు. ఆ ఏర్పాట్లు ఓ ప్రక్క జరుగుతున్నాయి. ఆఘూ ఆలీ తండ్రి రావటం, వాడిని తీసుకుపోవటం కూడా జరిగింది.

ఎవరి పనులు వారు చేసుకుపోతున్నా, ఏదో వెలితి మాత్రం కన్పిస్తోంది స్పష్టంగా. ఆ వెలితి ఏమిటో ఇదమిద్దంగా తెలీటం లేదు అంతే. బాబావారే ఆ చిక్కుముడి విప్పారు ఓ రోజున.

అర్జున్ మరణంతో చాలా మార్పులు వచ్చాయన్న సంగతిని గుర్తుచేశారు. అతగాడి చావు బాబావారి దగ్గర వుండగా రాలేదు. ఎక్కడో దూరంగా వున్నప్పుడు కన్నుమూశాడు. "అర్జున్ మరణించాక నేను వ్రాయడం మానేశాను.

అక్షరఫలకం చేతబట్టాను. మెహెరాబాద్‌లో స్కూళ్ళు పెట్టాము" అన్నారు. అంతా బాగానే వుంది 1928 వరకూ. ఆ ఏడాదే కదా అబ్దుల్లాకి ఆరవ భూమిక అనుభవంలోకి వచ్చింది. అంతే ప్రేమాశ్రమం పిల్లల్లో ప్రేమాగ్ని రగిలింది. ఇదేమీ పట్టని హుస్సేన్ చుట్టాలు వచ్చి, వాడ్ని నా సమక్షంలోనే చితకబాదారు. ఆఘూ ఆలీ తండ్రి తలకాయపోటు సరేసరి. అందుకనే నేను టోకాకి మన మకాం మార్చాను. అక్కడ కాసిన్ని రోజులు ప్రశాంతంగా వుండవచ్చనిపించింది.

ఇంతకుమించి టోకా వెళ్ళడానికి మరో కారణం లేదు. ఎంత ఖర్చయిందో మీకు తెలుసు, అనవసరపు ఖర్చు. కానీ ఏం చేస్తాం, తప్ప లేదు. ఇదిగో ఇప్పుడు గేనూ చావుతో కొత్త కష్టం వచ్చింది అన్నారు. దీనంతటికీ కారణం ఆఘూ ఆలీ తండ్రి అనాలి. ఎప్పుడు వచ్చినా తలపోటు తెచ్చే హాజీ మహమ్మద్ గారు, బుద్ధిగా చెప్పినమాట వింటే ఇలాగే జరుగుతుంది మరి అని బాబావారు చమత్కరించారు.

నిజమేమరి అనిపించింది అందరికీ.

**–సశేషం**

గు.ప్లీ.కృ గత సంచిక తరువాయి



# గుస్తాద్ జీ

ఆంగ్ల మూలం: TEARS OF JOY
శ్రీ అన్నా ఖండాలే,
మెహెరాబాద్.

తెలుగు సేత: మల్లాది కృష్ణానంద్

## ఐస్‌క్రీమ్ ఎంతో ఇష్టం

అది 1952వ సంవత్సరం. ఆ సంవత్సరం ఏప్రిల్ నెలలో బాబా స్త్రీ మండలితో కలిసి అమెరికా వెళ్ళారు. ఆ తర్వాత రెండ్రోజులకు ఆదీ సీనియర్, సరోష్, మెహెర్జీ, నీలూ, గుస్తాద్‌జీ కూడా అమెరికా చేరుకున్నారు. గుస్తాద్‌జీ శాఖాహారి. ఐస్‌క్రీమ్ అంటే ఎంతో ఇష్టం. భోజన సమయంలో అమెరికాలో కావల్సినంత ఐస్‌క్రీమ్ పెట్టేవారు – దాంతో గుస్తాద్‌జీకి అత్యంత ఇష్టమైన ఐస్‌క్రీమ్‌ని బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌లలో సంతుష్టిగా తీసుకున్నారు.

## తాజ్‌మహల్ హోటల్

గుస్తాద్‌జీకి ఒక విపరీతమైన కోరిక వుండింది. అదేమంటే ముంబాయిలోని తాజ్ హోటలులో ఐస్‌క్రీమ్ తినాలనే కోరిక చాలా బలంగా వుండేది. ఇది ఆయన చిరకాల వాంఛ. బాబాతోపాటు ముంబాయికి ఎప్పుడు వెళ్ళినా, తాజ్ హోటలులో ఐస్‌క్రీం ఇప్పించమని చంటి పిల్లవానిలా మారాం చేశేవాడు. ఐతే, తగిన టైం లేదని చెబుతూ, ఇప్పుడు కాదు, మరోసారి చూద్దాం అని బాబా పలుమార్లు వాయిదా వేసేవారు. మరో సందర్భంలో తప్పక చూద్దామనేవారు. ఇలా చాలసార్లు జరిగింది. ఐతే ఒకసారి బాబాతో ముంబాయికి వెళ్ళినప్పుడు, గుస్తాద్‌జీ ఎప్పటిలాగే ఐస్‌క్రీం కోసం తాజ్ కెళ్ళాలని గట్టిగా అడిగేసరికి – బాబా కూడా సరేనన్నారు. సాధారణంగా తాజ్ హొటలుకు బాగా గొప్ప వాళ్ళు, ధనికులు వెళ్ళే హోటలు కాబట్టి, మంచి ఖరీదైన డ్రస్సుతో మీరు వెళ్ళాలని బాబా సూచించారు. ఇలా చిరిగిన దుస్తులతో అక్కడికి వెళ్తే బయటకు పంపించేస్తారని బాబా హెచ్చరించారు. అందుకోసమని, డా॥ నీలూని గుస్తాద్‌జీకి తోడుగా ఆ హోటలకు వెళ్ళమని

ఆదేశించారు. అలాగే గుస్తాద్‌జీ కోసం సూటు – బూట్లు ఏర్పాటు చేయమన్నారు. గుస్తాద్‌జీ చాలాకాలంగా మౌనంగా వున్నాడు. ఇంగ్లీషు గట్రా కూడా రాదు. అలాంటి వానితో ఆ హోటలుకు వెళ్ళడానికి నీలూకు సుతారామూ ఇష్టం లేదు. కానీ, ఏం చేస్తాడు బాబావారి ఆజ్ఞ అలావుంది. తప్పని పరిస్థితుల్లో తాజ్‌హోటలుకు గుస్తాద్‌జీని అనుసరించాడు నీలూ. హోటలు లోపలికి అడుగిడుతూనే గుస్తాద్‌జీకి కాలు జారినంత పనైంది. నున్నని పాలరాతి నేలకదా !! దానికి తోడు పాదరక్షలు క్రొత్తవి. ఎంత జాగ్రత్తగా నడుస్తున్నా కాలుజారి గుస్తాద్‌జీ క్రింద పడబోతుంటే లేవదీసిన డా॥ నీలూకి తల కొట్టేసినట్లైంది. ఇలా ఒకసారి కాదు. రెండు మూడుసార్లుకు పైగా జరిగేసరికి అక్కడున్న గొప్ప ధనవంతుల నడుమ డా॥ నీలూ చిన్నతనంగా భావించాడు. వారందరూ వీరికేసే చూసి నవ్వుతున్నట్లనిపించింది.

దాంతో ఐస్‌క్రీమ్ ఆలోచనలకు స్వస్తి పలికి హోటలు నుండి బయటకు వచ్చేశారు. జరిగినదంతా బాబాకు చెప్పేసరికి ఆయన పకపకా నవ్వుతూ, గుస్తాద్‌జీతో తిరిగి మరెప్పుడైనా తాజ్‌మహల్ హోటలుకు వెళ్తావా?

అక్కడ ఐస్‌క్రీమ్?? అని అడగ్గానే వద్దు బాబా, వద్దు – అని గుస్తాద్‌జీ మరెప్పుడూ ఆ హోటలు ఊసెత్త లేదు. మనస్సులో గాఢంగా వున్న కోర్కెల నాశనానికి – ఇదొక రకంగా చెప్పాలంటే బాబావారి చతురత అనాలి.

# ప్రత్యేకమైన రోజు

1956 ఫిబ్రవరి – మార్చి నెలల్లో బాబా సతారాలో వున్నారు. అప్పటికే గుస్తాద్‌జీ వయస్సు మళ్ళినవాడు కావడంతో ఆయనకు బాబా ఎలాంటి పని అప్పగించ లేదు. అయితే గుస్తాద్‌జీకి ఒక వింత అలవాటు వుందని చెప్పుకున్నాం కదా! దారిని పోతూ పనికిమాలిన వస్తువులు, కర్రముక్కలు, కాగితాలు గట్రా ఏరుకొచ్చి వాటినన్నింటినీ ఒకచోట పేర్చేవాడు. వాటితో వారానికి ఒకమారు నిప్పు రాజేసి వేడినీళ్ళు కాచుకునేవాడు. స్నానం చేయడంలో గుస్తాజీకి ఒక ప్రత్యేకత వుండేది. అదేమంటే అలా ఏరుకొచ్చిన కట్టెపుల్లలన్నింటితో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వేడినీళ్ళు కాచుకుని, ఇక మధ్యాహ్నం నుండి సాయంత్రం 5 గంటల వరకు – కొన్ని గంటల సేపు నిరంతరాయంగా వేడి వేడి నీళ్ళతో స్నానం చేసేవాడు. శరీరంలో ప్రతి అంగుళం సబ్బుతో శుభ్రం చేసుకునేవాడు. ఆ సమయంలో ఆయన్నెవరూ డిస్టర్బ్ చేయరాదు.

ఆయన మెహెరాజాద్‌లో వున్నాకూడా ఇదేమాదిరి వారం రోజులపాటు చెత్తా చెదారం కట్టెపుల్లలు ఏరుకొచ్చి, ఆ తర్వాత వాటితో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నీళ్ళుకాచుకుని, ఆ దరిమిలా సాయంత్రం వరకూ స్నానం తనివితీరా చేసేవాడు.

స్నానం చేయడమంటే గుస్తాద్‌జీకి ఒక రోజు పని అని అందరూ నవ్వుకునేవారు.!!

# జూబ్లీ హిల్స్ బాబా కేంద్రం 26వ వార్షికోత్సవం

**(లక్ష్మీ రాజేంద్ర మెహెర్)**



జూబ్లీ హిల్స్ 26వ వార్షికోత్సవ వేడుకలు 2012 నవంబరు 18, ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 వరకు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం 7 గంటలకు నమో మెహెర్ బాబాతో ప్రార్థనా గీతంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత సప్తవర్ణ పతాకావిష్కరణ, ధుని ప్రజ్వలన జరిగాయి. శ్రీ రామకృష్ణయ్య కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీమతి శైలజ, శ్రీ రమణ, శ్రీ రామచంద్ర అవతారుని సందేశాలపై చక్కని గీతాలను ఆలాపించారు. శ్రీ రామకృష్ణయ్యా గారు రాసిన **"హైదరాబాద్ నేల అవతారుని లీల", శ్రీమతి** శివనాగేశ్వరి రాసిన బాబా గీతాలతో కూడిన **" మెహెర్ ప్రభువునికి హృదయాంజలి"** పుస్తకములను ఆవిష్కరించారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదేండ్ల భాస్కరరావు, మాట్లాడుతూ, తాను రాజకీయాల్లోకి రాక పూర్వం హైకోర్టులో వకీలుగా పనేచేసేవాడినన్నారు. ఆ సమయంలో తన తోటి అడ్వకేటు, నోరి రాజేశ్వరరావు ద్వారా మెహెర్‌బాబా గురించి తెలుసుకున్నానన్నారు. ఆ దరిమిలా జూబ్లిహిల్సు బాబా సెంటర్‌కు గిఫ్ట్‌గా ఇవ్వనున్న స్థలం విషయంలో నా చిన్ననాటి స్నేహితుడు శ్రీ కావూరి



మెహెర్‌బాబా వేషధారిగా
శ్రీ నోరి సూర్యనారాయణ

కుటుంబరావు తాను ముఖ్యమంత్రిగా వున్నప్పుడు తగిన సహాయం కోరితే ఆ చిన్న పనిని చేసిపెట్టానని అన్నారు. తాను మెహెరాబాద్‌లో బాబా సమాధిని దర్శించానని, ఆ సమయంలో అక్కడున్న మన్సారీమాయి చూపిన ప్రేమ మరిచిపోలేనిదనీ అన్నారు. నేటి సమాజానికి బాబా సందేశాలు మార్గదర్శకాలని శ్రీ నాదేండ్ల పేర్కొన్నారు. బాబా ప్రేమికులు శ్రీ మల్లికార్జున శర్మ, శ్రీ బి. క్రిష్ణయ్య, శ్రీ బి. రామకృష్ణయ్య తదితరులు బాబా సందేశాలపై ప్రసంగించారు.

శ్రీ గోపి బృందం వారి సంకీర్తనలు, **"East-West Gathering"** ప్రదర్శించిన చలన చిత్రం, శ్రీ రాజేంద్ర మెహెర్ రూపొందించిన **"విశ్వవిభునితో వెండి పండుగ"** చలన చిత్రాలు, అలాగే పలువురు చిన్నారులు, పెద్దలు, ఆలాపించిన బాబా గీతాలు, ప్రతి సెలవు రోజున స్థానిక యువ వాలంటీర్లు నిర్వహించిన అనేక పనులకు సంబంధించిన చలనచిత్రాల బాబా ప్రేమికులను ఆనంద తన్మయుల్ని చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మెహెర్‌బాబా వేషధారిగా శ్రీ నోరి సూర్యనారాయణ, శ్రీ పన్నగేశ్వరరావు ప్రదర్శించిన చిన్న నాటకము పలువుర్ని ఆకర్షించింది. చివరగా జూబ్లీ సెంటర్‌లోని ఆరుబయట ఉన్న Open theatreలో బాబా హైదరాబాద్‌లో పర్యటన సమయంలో జరిగిన అనేక సంఘటనలలోని ముఖ్యాంశాలపై చిన్నారులు చేసిన నృత్య నాటకం పలువురి మనస్సులు దోచుకుంది. ఏకబిగిన 12 గంటలపైగా జరిగిన వార్షికోత్సవ కార్యక్రమాలు బాబా ప్రేమికులందరికీ అనిర్వచనీయమైన మధురానుభూతిని అందించిందని చెప్పాలి.

## బీదలకు అన్నదానం

అవతార్ మెహెర్‌బాబా మల్కాజ్‌గిరి సెంటర్ ఆధ్వర్యంలో నవంబరు 24న మధ్యాహ్నం 12 గం.లకు సుమారు నూరు మంది పేదలకు అన్నదానం నిర్వహించడమైంది. ఈ ధార్మిక కార్యక్రమానికి శ్రీ యం. రాఘవ ఆర్థిక సహాయం అందజేసారని, ఎడిటర్, బిలవడ్ బాబా ఆంగ్ల మాస పత్రిక, శ్రీ యం. మల్లిఖార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# మెహెరాబాద్‌లో దర్శనీయ స్థలాలు

మెహెర్‌బాబా నివసించిన పుణ్యక్షేత్రం, మెహెరాబాద్. బాబావారు తన విశ్వ కార్యక్రమం నిర్వహించిన పావన క్షేత్రమిది. ఇక్కడున్న దిగువ మెహెరాబాద్, ఎగువ మెహెరాబాద్‌లలో గల ముఖ్యమైన దర్శనీయ స్థలాల గురించి సంక్షిప్తంగా తెలుసుకుందాం.



## 1. గిలోరీషా సమాధి.

గిలోరీషాని మౌలా బాబా అని కూడా పిలిచేవారు. పూర్వాశ్రమంలో వంటవాడు. బ్రిటీషు మహారాణి విక్టోరియా కొలువులో వంటవాడిగా పనిచేశాడు. మహారాణి ఆదరణని, మెప్పుని పొందాడు. 'ఇహ ఇంటికి వెడతాను' అని చెప్పగానే, మహారాణి ఎన్నో బహుమతులు ఇచ్చి పంపింది. అయితే, మహారాణి గారి బహుమతులని వెంట తీసుకురాలేదు గిలోరీ. ఓడ ఎక్కాక సముద్రంలోకి గిరవాటేశాడు. ఇండియాకి వచ్చాక, అహమ్మద్‌నగర్‌లో స్థిరపడ్డాడు. దైవ చింతనలో పడి, ఋషి అయ్యాడు. ఎక్కువగా ఒంటరిగా వుండేవాడు. అందరికీ మౌలా (రక్షకుడు, మార్గదర్శి) బాబా అయ్యాడు. గుల్మాయి కుటుంబం గిలోరీని దర్శించేది.

కైఖుస్రూ దంపతులు ఆరంగావ్ ఆర్మీ క్యాంపుని, రావాల్సిన డబ్బుకి బదులుగా తీసుకొన్నప్పుడు, అక్కడ నాకు కాస్తంత జాగా కావాలని గిలోరీ అడిగాడు. నా సమాధి కట్టించుకొంటానన్నాడు గుల్మాయితో. ఆమె ఆ మాటని భర్త చెవిని వేసింది. ఆయన సుముఖత చూపలేదు. తను కూడా సందిగ్ధంలో పడింది. ఎంత ఋషి అయినా గిలోరీ మహమ్మదీయుడు కదా. అతనికి మా స్థలంలో జాగా ఇస్తే, మా మతం వాళ్ళు ఏమనుకుంటారు అన్న మీమాంసలో పడింది. ఎందుకంటే గుల్మాయి కుటుంబీకులు జొరాష్ట్రియన్లు. ఇప్పటి ఇరాన్‌లో ఇస్లామ్ మతం ప్రాచుర్యంలోకి వచ్చాక, జొరాష్ట్రియన్లు చాలామంది ఇండియాకి వచ్చేశారు. అందుకనే ఓ మహమ్మదీయునికి స్థలం ఇస్తే, జొరాష్ట్రియను సనాతన వాదులు ఏమంటారో, ఏం చేస్తారో అని ఆమె భయపడింది.

ఎందుకయ్యా అంతదూరం పోతావు అని నచ్చ చెప్పింది. ఈ సంఘటన జరిగిన కొన్నాళ్ళకి అంటే, 1923వ సంవత్సరంలో గుల్మాయికి కల వచ్చింది. చేతిలో పసి పాపలా గిలోరీ బాబా కనిపించాడు. 'అమ్మా నా విశ్రాంతికి అడిగిన జాగా నాకింకా ఇవ్వలేదమ్మా' అన్నాడు. ఆ తల్లి అవాక్కయింది. గుల్మాయికి కలలో కనిపించిన మర్నాడే, గిలోరీషా ఆరంగావ్‌కి వెళ్ళాడు. ఇదిగో ఇక్కడ నా సమాధి కట్టాలి అంటూ వెంట వచ్చిన శిష్యులకి ఓ జాగా చూపించాడు. ఇది మారుమూల ప్రాంతం కదా అన్నారు వాళ్ళు. మంచి స్థలాన్ని ఇస్తామన్నారు ఎందరో ధనికులు, అవన్నీ నగర్‌కి దగ్గరగానే వున్నాయి. వాటిని కాదని ఇంత దూరం రావటం దేనికి మౌలీబాబా అని అడిగారు శిష్యులు. దీనిపై గిలోరీషా స్పందిస్తూ 'మీరు చిన్న పిల్లలు. మీకేమీ తెలియదు. కొద్ది రోజుల్లో ఈ ప్రాంతం పావన పుణ్యక్షేత్రమవుతుంది. గొప్ప వ్యక్తి వస్తాడిక్కడికి. యావత్ ప్రపంచం ఆ మహనీయుని దర్శనానికి తరలివస్తుంది ఒక రోజున. ఈ జాగాలో నా సమాధి కట్టమని ఎందుకు చెప్పానో అప్పుడు తెలుస్తుంది మీకు.' (లార్డ్ మెహెర్, పేజీ 482):

ఈ సంగతులు తెలిసిన కైఖుస్రూ దంపతులకు గిలోరీషా అడిగింది ఇవ్వటమే సబబు అనిపించింది. మనసులో మాటని వీరు చెప్పీ చెప్పకుండానే, నా సమాధి త్వరగా కట్టాలని గిలోరీషా తొందరపెట్టాడు. మెహెర్‌బాబా ఇక్కడకు రాబోతున్నారు. ఆయన వచ్చే నాటికి నా సమాధి రెడీ కావాలి అన్నాడు.

మెహెర్‌బాబాని దర్శించిన పుణ్య స్త్రీ గుల్మాయి. 'ఆధ్యాత్మికంగా నా తల్లివి నువ్వు' అని మెహెరునిచే ప్రస్తుతించబడిన అదృష్టవంతురాలు. అప్పట్లో బాబావారు బొంబాయిలో వుంటున్నారు. 'మంజిల్ –ఇ– మీమ్'లో బాబావారి మకాం.

1923వ సంవత్సరంలో బాబావారి పుట్టినరోజుని మంజిల్ –ఇ– మీమ్‌లో ఘనంగా చేశారు. నాటి వేడుకలకు గుల్మాయి కూడా వెళ్ళింది. ఆ మర్నాడు అంటే ఫిబ్రవరి 26వ తేదీన ఆమె కొడుకు రుస్తుమ్‌కి ఫ్రేనీతో పెళ్ళి అక్కడే నిశ్చయమైంది. పెళ్ళి మే 9వ తేదీన. పెళ్ళికి వేదిక అహమ్మద్‌నగర్. ఇంతకూ పెళ్ళి కూతరు ఫ్రేనీ ఎవరో కాదు, బాబాకి అత్యంత ప్రీతి పాత్రులైన మెహెరా సోదరి ఆమె.

ఆవేళ గుల్మాయితో బాబా ఓ మాట అన్నారు. ఏదైనా ప్రశాంతంగా వుండే చోటన వెళ్ళి వుండాలని వుందన్నారు. 'అయితే మా ఊరు రండి బాబా' అంది గుల్మాయి ఠపీమని. గిలోరీషా గురించీ, ఆరంగాంలో వాళ్ళ స్థిరాస్థి గురించీ చెప్పింది. బాబావారు అక్కడ వుండవచ్చని మరీ మరీ చెప్పింది. రుస్తుం – ఫ్రేనీల పెళ్ళికి ఇంకా వారం పది రోజులు వుందనగానే బాబావారు అహమ్మద్‌నగర్‌కి విచ్చేశారు. వెంట కొంతమంది మండలివారు వచ్చారు. వీరందరూ గుల్మాయి ఇంట బసచేశారు. అప్పట్లో ఆ ఇంటి పేరు ఖుస్రూ నివాసం. ఇప్పుడు ఆ ఇంటి పేరు మెహెర్ నజర్, ట్రస్టు ఆఫీసున్నది అక్కడే.

పెళ్ళికి అతిథుల సంఖ్య పెరుగుతున్న కొద్దీ మెహెర్‌బాబా వారిపై పరోక్ష విమర్శలు

వస్తున్నాయి. వాతావరణం ఉద్రిక్తతమైంది. మే నాల్గవ తేదీ ఉదయం, విమర్శల పోటు తారాస్థాయికి చేరడంతో ఇహ సహించేది లేదనుకున్నారు బాబావారు. వెంటనే ఎవరికీ చెప్పకుండా ఖుస్రూ నివాసం నుంచి బయటకి నడిచారు. రోడ్డుదారి పట్టారు. ఇది గమనించిన మండలివారు బాబా వెనుక పరుగెత్తుకెళ్ళారు.

అప్పట్లో అహమ్మద్‌నగర్ ఊరు రైల్వే స్టేషన్ వరకే వుండేది. కానీ స్టేషన్ దగ్గర బాబా ఆగలేదు. అటు నుంచి దక్షిణం దిశలో వడివడిగా కదిలారు. అలా నడుస్తూ, నడుస్తూ ఇప్పటి మెహెరాబాద్‌లో అడుగుపెట్టారు. రోడ్డు ప్రక్కన పెద్ద వేపచెట్టు కనిపించింది. ఆ చెట్టు చుట్టూరా చిన్న గోడ వుంది. తూర్పుకి తిరిగి గోడపైన కూర్చున్నారు. ఎదురుగా గిలోరీషా కోసం కట్టిన సమాధి కన్పించింది. 'అదే గిలోరీషా సమాధి' అని బాబావారు మండలివారికి చెప్పారు. గిలోరీషా 1924లో తనువు చాలించారు.

అల్పాహారం కూడా చేయకుండా ఎండలోపడి చాలా దూరం నడిచివచ్చారేమో, ఆకలి కర కర మంటోంది. దాహం వేస్తోంది అందరికీ. 'ఊళ్ళోకి వెళ్ళి తినటానికి ఏమైనా దొరుకుతుందేమో చూడండి' అని బాబా ఓ ఇద్దరిని ఆరంగాంకి పంపారు. గంగారామ్ పవార్ అనే వడ్రంగి, వాళ్ళకి జొన్న రొట్టెలు ఇచ్చాడు. పాత (మొదటి) బావి నుంచి నీళ్ళు తోడుకోడానికి బక్కెట్టు ఇచ్చాడు.

అలా ఆ ప్రకారంగా ఆరంగాంలో బాబావారి మొట్ట మొదటి శిష్యుడు అయిన ఘనకీర్తి పవార్‌ది. అతను క్రైస్తవుడు. బాబావారి మొదటి క్రైస్తవ అనుచరుడైన ఘనత కూడా ఆ వడ్రంగికే దక్కింది. అతనికి అజోబా అన్న ముద్దుపేరు పెట్టారు బాబా. అజోబా అంటే గౌరవనీయుడైన వృద్ధుడు అని అర్థం. మధ్యాహ్నం మండుటెండలో మెహెరాబాద్‌లో అడుగుపెట్టిన బాబావారు అక్కడ కొన్ని వారాలు వున్నారు. తర్వాత బొంబాయి వాపసువెళ్ళారు. ఆర్నెల్ల తర్వాత మళ్ళీ మెహెరాబాద్‌కి వచ్చారు. 1923 డిసెంబరు నుంచి నాలుగు వారాలపాటు పోస్టాఫీసు బిల్డింగ్‌లో ఏకాంతవాసం చేశారు. 1924 జనవరి నెలలో గిలోరీషా శరీరం వదిలాడు. బాబా, మండలివారు ఏప్రిల్‌కి తిరిగి వచ్చారు. అప్పటికి గిలోరీ సమాధి పూర్తయింది.

## పురుషమండలి సమాధులు:

దిగువ మెహెరాబాద్‌లో గిలోరిషా సమాధికి దగ్గరలోనే పురుష మండలివారి సమాధులున్నాయి. బాబా మండలిలోని తన ప్రేమికుల్ని ఎవర్ని ఎక్కడ సమాధి చేయాలో బాబావారు చెప్పలేదు కానీ ఇక్కడ ఎవరెవరికి సమాధి వుండాలో పేర్కొన్నారు. 'మరణానంతరం ఖననం చేయాలా, దహనం చేయాలా అన్నది మీ ఇష్టం' మీకెలా అనిపిస్తే అలా చేయండి అని మాత్రం బాబా చెప్పారు. బాబావారికి అత్యంత ప్రీతిపాత్రులైన ఇద్దరు మస్తుల సమాధులు కూడా ఇక్కడే వున్నాయి.



## జోప్డి (కుటీరం):

బాబావారి ఆదేశాల మేరకు 1924 ఏప్రిల్ నెలలో కట్టారు ఈ కుటీరాన్ని. రోడ్డుకి కొంచెం దూరంగా చెట్టు ప్రక్కన కుటీరం కట్టాలి అని బాబా అనగానే పని మొదలైంది. అహమ్మద్‌నగర్ నుంచి తాపీమేస్త్రీ వచ్చాడు. ఆరంగావ్ నుంచి వడ్రంగి వచ్చాడు. వయోవృద్ధుడు అతను. వస్తూ పనివాళ్ళని వెంటపెట్టుకుమరీ వచ్చాడు. మండలివారు రాళ్ళు ఎత్తారు. పది రోజుల్లో జోప్డి రెడీ అయింది. దీన్నే 'ఆగ్ర కుటీ' అంటారు. అంటే మొదటి కుటీరం అని అర్థం. మెహెరాబాద్‌లో బాబావారు కట్టించిన మొదటి ఇల్లు – ఈ కుటీరమే. కదుతున్నంతసేపూ బాబా ఇక్కడే వున్నారు. తమ అవసరాలకి తగ్గట్లు కుటీర నిర్మాణం చేయించారు. అందులోనే బాబావారు తరచు ఏకాంతవాసం చేసేవారు. బయట కిటికీ క్రింద పురుష మండలివారు ఒకరు కాపలా కూర్చునేవారు. బాబావారు ఏదైనా చెప్పాలంటే కిటికీ పైన టిక్, టిక్ అని కొట్టేవారు. చెప్పాలనుకున్న సంగతి కాగితంపై వ్రాసి ఇచ్చేవారు.

ఆ రోజుల్లో బాబావారి భోజనం, నిద్ర, స్నానం అన్నీ ఈ జోప్డీలోనే. తామే స్వయంగా ఈ గదిని ఊడ్చేవారు. నేలమీద పరుపు వేసుకుని పడుకొనేవారు. పగలు పరుపుని చుట్టచుట్టి ఓ ప్రక్కపెట్టేవారు. ఈ జోప్టీ విశిష్టత ఏమంటే, మెహెర్‌బాబావారి అనంత మౌనం ఇక్కడే ప్రారంభమైంది. 1925 జూలైలో మౌన దీక్ష స్వీకరిస్తూ, ఏడాదిపాటు మౌనంగా వుంటానన్నారు. ఏడాది కాకపోయినా, నా పని అయ్యే వరకు అయినా మౌనం పాటించాలనుంది అన్నారు. బాబావారి సంకల్పం విన్న హజరత్ బాబాజాన్ స్కూలు మాస్టారు పండోబా ఖిన్నుడయ్యాడు. మీరు మౌనం పాటిస్తే మాకు హితోక్తులు ఎవరు చెబుతారని అడిగాడు. బాబా చిరునవ్వుతో ఇలా అన్నారప్పుడు: 'నేను బోధించుటకు రాలేదు. మేల్కొల్పుటకే వచ్చాను' (లార్డ్ మెహెర్).

బాబావారి సమాధిపైన ఈ సందేశమే కన్పిస్తుంది. ఎంతో విశిష్టమైన సందేశమిది.

జూలై 9వ తేదీ సాయంత్రం బాబావారు ఆఖరుసారి మాట్లాడారు. మెహెరాబాద్‌లో నివసిస్తున్న వారందరికీ వాళ్ళ విధులని శ్రద్ధాసక్తులతో నిర్వహించమని చెప్పారు. అందరికీ సవివరమైన ఆదేశాలను ఇచ్చారు. మీ విధులు శ్రద్ధగా నిర్వహించమన్నారు. ఇలా ఎవరికి చెప్పాల్సింది వాళ్ళకి చెప్పాక, తమ కుటీరంలోకి వెళ్ళారు. అలా ఆరంభమైన

మౌనం 1969 జనవరి 31వ తేదీన శరీరం విడిచే వరకు అంటే 44 సంవత్సరాలు సాగింది. గతంలో కూడా అడపాదడపా జోప్డీలో ఏకాంతవాసంతో పాటు మౌన వ్రతం పాటించారు, కానీ బాబా అనంత మౌనం పడతారనుకోలేదు ఎవ్వరూ.

జూలై 10వ తేదీ ఉదయం బాబా జోప్డీ నుంచి వచ్చారు. స్నానం చేశారు. ఎప్పటిలా అందరినీ కుశల ప్రశ్నలు వేశారు. అయితే ఈ కుశల ప్రశ్నల్లో కొత్తదనం వుంది. ఆయన నోట మాట, పాట విన్న మండలివారికి ఈ మౌన భాషణలు, మౌనం పాటిస్తున్న తీరు సంభ్రమాశ్చర్యాలు కల్గించాయి. నోటి మాటగా కాక వ్రాత మాటగా వినిపించాయి. చాలా రోజులు కాగితంపై పెన్సిల్‌తోనో, పలకపై బలపంతోనో వ్రాసేవారు. దరిమిలా, 1927 జనవరి రెండవ తేదీ నుంచి సంతకం తప్ప వ్రాయటం మానేశారు. ఆంగ్ల అక్షర ఫలకం చేతబట్టారు. 1954 అక్టోబరు 7వ తేదీన అక్షర ఫలకాన్ని కూడా ప్రక్కన పెట్టారు. సంజ్ఞల ద్వారా మాట్లాడసాగారు.

మౌనం ప్రారంభించిన మూడు రోజులకి అంటే జూలై 13వ తేదీ నుంచి బాబావారు ఓ ఉత్కృష్ఠ రచనకు జోప్డిలో శ్రీకారం చుట్టారు. రహస్య గ్రంథంగా చెప్పబడుతున్న రచన ఇదే.

కుటీరంలోనూ, వరండాలోనూ బాబా చాలాసార్లు తమ దర్శనం ఎందరికో ఇచ్చారు. 1920 దశకంలోనూ, 1930 దశకం తొలి నాళ్ళలోనూ దర్శన కార్యక్రమాలకు ఇదే వేదిక. దరిమిలా కాలంలో, మండలి నివాసంగా, హొమియోపతి డిస్పెన్సరీగా ఇవి అక్కరకు వచ్చాయి. గోష్ఠి సమయాల్లో ఈ కుటీరం ఉపయోగపడింది.

## టేబుల్ – ఇల్లు:

మౌనం ప్రారంభించిన కొన్ని వారాలకి బాబావారు అజోబాని పిలిచి పోస్టాఫీసుకి దగ్గరగా టేబుల్ హౌస్ తయారుచేయమన్నారు. కొలతలు ఇచ్చారు. టేబుల్ గదిలో వెడల్పు ఐదున్నర అడుగులు, పొడవు ఏడున్నర అడుగులు, మూడు అడుగులపైన కొంచెంగా ఎత్తు వుండాలన్నారు. జోప్డి గేటు బయట రోడ్డుకు దగ్గరగా వున్న వేపచెట్టుకి తూర్పున టేబుల్ గదిని పెట్టించారు. 1925 అక్టోబరు 11వ తేదీ నుంచి బాబావారు ఈ టేబుల్ గదిలోనే నిద్ర పోయేవారు. అందులో కూర్చొనే బాబావారు తమ రహస్య గ్రంథ రచన కొనసాగించారు. ఈ రచనా ప్రక్రియ ఎక్కువగా ఉదయం పూట జరిగేది. నవంబరు 17వ తేదీ నుంచి టేబుల్ గది మరో పనికి అక్కరకి



వచ్చింది. ఈ గదికి ముందున్న వరండాలో కూర్చొని బాబావారు అందర్నీ పలకరించేవారు. అయితే ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వేపచెట్టు దరిదాపులకి ఎవ్వరూ రాకూడదని బాబావారు ఆదేశించారు. ఈ సమయం బాబావారి రచనా సమయం. మరి అప్పుడు ప్రశాంతత అవసరం కదా!

**ధుని:** 1925లో వర్షాలు సరిగా పడలేదు. కరువు ఏర్పడుతోంది. కరువు నుంచి కాపాడమన్న గ్రామస్థుల అభ్యర్థనపై బాబావారు నవంబరు 10వ తేదీన మండలివారిని ధుని వెలిగించమని ఆదేశించారు. మండలివారు ధుని కోసం గొయ్యి తవ్వారు, మంట కోసం ఎండు పుల్లలు ఏరుకొచ్చారు. టేబుల్ గదికి ఉత్తరంగా ధుని వెలిసింది. రాత్రి 11 గంటలకి ధుని వెలిగింది. పల్లె ప్రజ భక్తితో సంకీర్తన చేశారు. కాసేపు వారు పాటలు పాడాక 'ఇహ చాలు, త్వరగా ఇళ్ళు చేరుకోండి' అని బాబా వాళ్ళని పంపేశారు. ఐతే వాళ్ళు దారిలో వుండగానే భోరున వాన మొదలైంది. ఇంటికి చేరేసరికి తడిసి ముద్దయ్యారు. ఆ వర్షం ఆగితే ఒట్టు. 15 గంటలు ఏకధాటిన కురిసింది. ఎండిన బావులు మళ్ళీ నిండాయి. ఏడాది తర్వాత మళ్ళీ అదేరోజు సాయంత్రం 7 గంటలకి ధుని వెలిగించారు. మళ్ళా వర్షం పడింది. ధుని ద్వితీయ వార్షికోత్సవం నాడు కూడా ధుని వెలిగించారు. ఈసారి వర్షం రెండున్నర రోజులు కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయినాయి. గ్రామస్థులు బిరబిరా బాబా దగ్గరకి వచ్చారు. ఈసారి వాళ్ళ అభ్యర్థన: 'బాబా వర్షం ఆపించు' అని. 1941వ సంవత్సరం డిశంబరు నెల 12వ తేదీన బాబావారు సమాధి గదిలో ఏకాంతవాసంలో వున్నారు. అయినప్పటికీ కొండ దిగి ధుని దగ్గరకి వచ్చారు. బాబావారి ఏకాంతవాసానికి భంగం రాకుండా ధుని చుట్టూరా గుడ్డలు కట్టారు. బాబా ఆజ్ఞ మేరకి గుస్తాద్‌జీ ధునిని వెలిగించారు. ఈసారి ధుని ప్రజ్వలన వర్షం కోసం కాదు. నా ఆంతరంగిక కార్యక్రమం కోసం అని బాబావారు శెలవిచ్చారు. నాటి కార్యక్రమంలో పాద్రి, పెండూ, ప్లీడరు కూడా పాల్గొన్నారు. నెలరోజుల తర్వాత ధుని ప్రజ్వలన మళ్ళీ జరిగింది. ఈసారి ఐదుగురు మండలివారిని మాత్రమే బాబావారు అనుమతించారు. ఈ నెల ధుని ఉపాసినీ మహరాజ్ సంస్మరణార్థం. ఆ సద్గురువు ఇటీవలే తనువు చాలించారు. ఆనాడు ధుని వెలిగించే అదృష్టం ఈరుచ్ తండ్రి, పాపా జస్సావాలాకి దక్కింది.

ఇహపైన ప్రతినెలా 12వ తేదీన మెహెరాబాద్‌లో ధుని వెలిగించాలని బాబావారు ఆదేశించారు. ఇప్పుడున్న ధుని వేదిక నిర్మాణం 1948లో జరిగింది. 1954వ సంవత్సరం సెప్టెంబరు 26వ తేదీన మరువరాని మూడు సప్తాహాల కార్యక్రమంలో భాగంగా బాబావారే స్వయంగా ధుని వెలిగించారు. బాబావారు ఆఖరుసారిగా ధునిలో పాల్గొన్నది 1955 నవంబరు 12వ తేదీన. సహవాస్ కార్యక్రమంలో భాగంగా జరిగిందీ ధుని ప్రజ్వలన. అప్పుడు అక్కడున్న వారికి బాబా ఓ హితవు చెప్పారు. 'ఏదైనా ఒక కోరికనో, తప్పునో ధునిలో వదిలేయమన్నారు. ఆనాటి నుంచి ఈనాటికీ ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాము.

**డాక్టర్ డాంకిన్ నివాసం:** ఇది రెండు గదుల ఇల్లు. 1944లో విష్ణు, అతని తల్లి

కైకూబాయి కోసం కట్టారు. ఇక్కడే డాంకిన్ డాక్టరు గారు 1950, 1960 దశకాల్లో బస చేశారు. బాబావారి నవజీవన సహచరులు మెహెరాబాద్ నుంచి బయలుదేరే ముందురోజు రాత్రి ఇక్కడే తమ 'ఆఖరి' భోజనం చేశారు. 1970వ దశకంలో ఈ ఇల్లు యాత్రికుల వసతి గృహం అయింది. అయితే అప్పట్లో ఎవరికైనా నాలుగు రోజులే ఇక్కడ బస. డాంకిన్ నివాసం వెనకే, యాత్రికుల కోసం వంటగది భోజనశాల గది కట్టారు.

## ఇంటర్వ్యూ క్యాబిన్:

కైకోబాద్ దస్తూర్ కోసం 1944 – 45 మధ్య కట్టారీ క్యాబిన్. ఇక్కడ ఒకప్పుడు స్నానాల గదుల ఇల్లు వుండేది. 1946 జనవరి నెలలో, బాబావారు ఇక్కడే ఉపవాసం, ఏకాంతవాసం చేశారు. మొత్తం నలభైరోజుల దీక్ష అది. అయితే రొద్దుపై రణ గొణ ధ్వనులతో ప్రశాంతంగా వుండటంలేదని ఇరవై రోజులే ఇక్కడ వుండి, మిగిలిన దీక్షని మెహెరాజాద్‌లో పూర్తిచేశారు. దరిమిలా బాబావారికి ఈ క్యాబిన్ విశ్రాంతి మందిరంగా పనికి వచ్చింది. 1950 దశకపు సహవాస్ కార్యక్రమప్పుడు ప్రేమికులని విడివిడిగా కలిసిందీ ఈ గదిలోనే. ఇరవై ఏళ్ళ తర్వాత అంటే 1970 దశకంలో ఈ క్యాబిన్‌ని యాత్రికుల వసతిగా మార్చి, ముగ్గురు పడుకొనే వీలు కల్పించారు. ఇప్పుడు ఇది సిబ్బంది నివాసంగా మారింది.

## ప్రధాన బంగళా:

మెహెరాబాద్ వచ్చి ఇరవై సంవత్సరాలు దాటినా అరకొర వసతితో సరిపుచ్చుకుంటున్న పురుషమండలి కోసం బాబావారు ఈ ఇంటి నిర్మాణానికి 1947 ద్వితీయార్ధంలో అనుమతి ఇచ్చారు. 1948 జూలై 23 ఉదయం గృహప్రవేశం జరిగింది. ఆ వేడుకని సినిమాగా చిత్రీకరించారు. సమావేశాల కోసం పెద్ద హాలు, వంట గది, స్నానాల గది, నివాసానికి అనువైన గదులు అన్నీ వైనంగా కట్టారు.

నవజీవనానికి బయలుదేరే ముందు మెహెర్‌బాబా వారు పురుషమండలితో గోష్ఠి జరిపింది ఇక్కడే. 1950 దశకపు సహవాస కార్యక్రమాలు జరిగిందీ ఇక్కడే.

ఈ హాలులోని కుర్చీ బాబావారిది. ఇందులో బాబావారు కూర్చొన్నారు. కుర్చీకి పైన గోడమీద ఫొటోలను – బాబావారిదీ, వారి తల్లిదండ్రులదీ – బాబావారి ఆదేశాల మేరకి పెట్టారు. బాబావారు నిర్వహించిన కార్యక్రమాల ఫొటోలను తర్వాత పెట్టారు. గోడపై వివిధ భాషల్లో కన్పిస్తున్న సూక్తులు 1958 సహవాస్ కాలంనాటివి.

ఇక్కడున్న గోడ గడియారం కూడా బాబా రోజుల నాటిదే. ఇక్కడే ఈ హాలులోనే మహమ్మద్ మస్తు చాలా ఏళ్ళున్నాడు. బంగళాకి పశ్చిమంగా నిలబడి చూస్తే పాద్రీ గది మండలి హాలుకి కొంచెం ఎడమ వైపుకి కన్పిస్తుంది. పాద్రీ రోజుల్లో ఎలా ఉండేదో అలానే ఉంచారాగదిని.

మండలివారు ఆఖరిరోజుల్లో, ఏమాత్రం సుఖంగా వున్నదీ తెలుస్తుంది ఈగది చూస్తే. 1982లో కన్నుమూసే వరకు పాద్రీ హోమియోపతి డిస్పెన్సరీని ఇక్కడే నడిపాడు.

**రాహూరీ క్యాబిన్:** మెహెరాబాద్‌కి ఉత్తరంగా సుమారు 40 కిలోమీటర్ల దూరంలో వుంది రాహూరి అన్న ఊరు. అక్కడ 1936లో కట్టారీ గదిని. ఈ క్యాబిన్‌లోనే బాబావారు ఉచిత వైద్యశాలనీ, మతి భ్రమించినవారి కోసం ఆశ్రమాన్ని నడిపారు. మస్తులు కొందర్ని ఇక్కడే వుంచారు. బాబావారూ చాలా నెలలు వున్నారీ క్యాబిన్‌లోనే. అయితే భూమి యజమానితో గొడవలు రావటంతో ఆశ్రమాన్ని దిగువ మెహెరాబాద్‌కి 1937 మే నెలలో మార్చారు. ఇప్పుడు ప్రధాన బంగళా వున్నచోట డిస్పెన్సరీని పెట్టారు. మెహెర్ పిలిగ్రిమ్ సెంటర్ (ఎం.పి.సి) వున్న చోటికి కొంచెం పశ్చిమంగా పిచ్చివాండ్ర ఆశ్రమాన్ని ప్రారంభించారు. బాబావారి ఆదేశం మేరకు డాక్టర్ ఘనీ రాహూరీ క్యాబిన్‌ని పడగొట్టి, ఆ సామాగ్రినే చాలా వరకు వాడుతూ ఇక్కడ ఈ జాగాలో కొత్త క్యాబిన్‌ని కట్టించారు. 1930, 1940 దశకాల్లో, బాబావారు ఏకాంతవాసాలకి విడిది ఈ క్యాబినే. ఇక్కడే ఎందరికో బాబావారు ఇంటర్వ్యూలు ఇచ్చారు. మస్తులు లఖన్‌షా, ఆలీషా, మహమ్మద్‌లు బస చేసిందీ ఈ గదిలోనే.

**ధర్మశాల:** 1916లో నిర్మించిన ఈ బంగళా, అప్పట్లో బ్రిటీషు సైనికాధికారుల భోజనాల గది. 1923 మే లో తొలిసారి బాబా మెహెరాబాద్‌లో కాలు పెట్టినప్పుడు, పోస్టాఫీసు ఇంటిలో వుంటూ, మండలివారితో కలిసి ఈ బంగళా నివాస యోగ్యంగా తీర్చిదిద్దారు. 1924లో బాబావారికి ఇది వేసవి విడిది. అప్పుడు ఇచ్చిన తెల్ల గుర్రాన్ని ఇక్కడే వరండాలో ఈశాన్యం మూల కట్టేవారు. దానికి బాబావారు సూఫీ అని పేరు పెట్టారు. 1925 మార్చి 21వ తేదీ నుంచి 19 నెలల పాటు మెహెర్ ధర్మాస్పత్రి ఇక్కడే నడిచింది. సుమారు 7 వేల మంది రోగులు మందు తీసుకున్నారు. 500 మంది ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. ఈశాన్య వరండా కొంత మూసేసి, ఆపరేషన్ రూమ్ చేశారు. అక్కడ శుక్లాలకి ఆపరేషన్ చేసేవారు. తూర్పు భాగం ఖాళీ స్థలంలో కుష్ఠువారి ఆశ్రమం నడిపారు. 1927 ప్రథమార్థంలో, హజరత్ బాబాజాన్ ఉన్నత పాఠశాలని కూడా ఈ పాత ఇంటి నుంచే నడిపారు. నైరుతీ భాగంలో ఓ మూల కూర్చొని బాబావారు తిరగలి పట్టి గంటల తరబడి పిండి విసిరారు చాలా రోజులు.

ఇది 1920 దశకం నాటి మాట. సభలు, సమావేశాలు, సంగీత కార్యక్రమాలకు కూడా వేదిక ఈ పాత భవనం. టెన్నీస్, వాలీబాల్ వంటి ఆటల్ని తూర్పు ప్రక్క ఖాళీ స్థలంలో ఆడేవారు. పాద్రీ, పెండూ, పెద్ద ఆదీ, విష్ణు – మెహెరాబాద్‌కి స్తంభాలనేవారు బాబా. ఈ పాతకాలపు ఇంటి పైకప్పు పడకుండా నిలబెడుతున్నాయి, నాలుగు చెక్క స్తంభాలు. అలాగే ఈ నలుగురు మెహెరాబాద్ భారం మోస్తున్నారని బాబా చమత్కరించారు

ఒకసారి. 1934 మే నెలలో ఆగ్నేయ మూల గదిలో బస చేస్తున్నప్పుడు సృష్టి ఆవిర్భావం గురించి అనేక ఆసక్తికర సంగతుల్ని 'డివైన్ థీమ్' పేరిట బాబావారు వివరించారు.

ఇలా రకరకాల అవసరాలకి ఈ పాత బ్రిటీష్ కట్టడం పనికివచ్చింది. అయితే దీన్ని ఎక్కువగా మండలివారి బస కోసమే వాడారు. మస్తులు కొందర్ని కూడా ఇక్కడే ఉంచారు. బాబావారు భౌతిక శరీరం వదిలిన తర్వాత, ఈ ఇంటిని ధర్మశాల (సత్రం) గా మార్చారు. 1982లో దక్షిణవైపు భాగాన్ని పడగొట్టి మళ్ళీ కట్టారు. ఇందువల్ల మరింతమందికి బస కల్పించే వీలుకల్గింది.

## స్మారక స్థూప స్థలం:

మెహెర్‌బాబాకి అత్యంత సన్నిహితులైనవారికి తీపిగుర్తు ఈ స్థలం. దివంగత శిష్యుల జ్ఞాపకార్థం కట్టబోయే స్థూపం ఇక్కడ నిర్మించనున్నారు. మెహెరా జన్మదినాన్ని ఘనంగా నలుగురినీ పిలిచి జరపాలని బాబావారు 1944 డిసెంబర్‌లో నిర్ణయించారు. ఆ ఏర్పాట్లు చేస్తున్న మాసాజీకు డిసెంబరు 19న గుండెపోటు వచ్చి పాత బంగళాలోని తన గదిలో కన్నుమూశాడు. మాసాజీ బాబావారి మేనమామ. మండలి సభ్యుడూను. మాసాజీ శవ పేటికను బాబావారు, మండలివారు ఇక్కడికే తీసుకువచ్చి ఖననం చేశారు. అర్నవాజ్ – నారిమన్ దాదా చాన్జీల వివాహం అహమ్మద్ నగర్‌లో 1944 డిసెంబరు 21న జరిగింది. పెళ్ళికి వచ్చిన అతిథులనీ, స్థానిక ప్రేమికులనీ బాబావారు ఇక్కడకి డిసెంబరు 23న రప్పించారు. వారి సమక్షంలో ఛాన్జీగా చిర పరిచితుడైన బాబావారి మొదటి కార్యదర్శి, ఫమ్ రోజ్ దాదా ఛాన్జీ గారి పరుపు చుట్టని మాసాజీ సమాధి ప్రక్కనే పాతిపెట్టించారు. ఛాన్జీ గారు పెళ్ళికొడుకుకి చిన్నాయన. నాలుగు నెలల క్రిందట కాశ్మీర్‌లో చనిపోయాడు. ఛాన్జీ అవశేషాలని సమాధి చేస్తుంటే, పెద్ద ఆదీ బాబావారి సందేశం చదివారు. దివంగత శిష్యుల జ్ఞాపకార్థం కట్టబోయే స్థూపం గురించిన సందేశం అది. ఒక్కొక్క దివంగత శిష్యుని పేరుని పెద్ద ఆదీ చదువుతుంటే, బాబావారు గులాబీ పువ్వులను స్థూపం పునాది కోసం త్రవ్విన గోతిలోకి జారవిడిచారు.

డిసెంబరు 24న బాబా తమ్ముడు, చిన్న ఆదీ భార్య గులు, పండంటి దారాకు జన్మనిచ్చి, కన్నుమూసింది. కానీ ఆ మర్నాడే బాబావారి ఆదేశానుసారం మెహెరా పుట్టినరోజుని అనుకొన్న ప్రకారం ఘనంగా జరిపారు. 1954 డిసెంబరులో ఇక్కడే పెద్ద పందిరివేశారు.

ఆహ్వానితులైన పురుషులు వుండటానికి తాత్కాలిక వసతి ఏర్పాటుచేశారు. ఆ ఆహుతుల సమక్షంలో బాబావారు తమ అంతిమ ప్రకటన చేశారు.

అంతటి విశేష చరిత్ర గల ప్రదేశం ఇది.

**వచ్చే నెలలో ఎగువ మెహెరాబాద్‌లో దర్శనీయ స్థలాల గురించి తెలుసుకుందాం.**

**– సశేషం**

# ముటుకూరు బాబా సెంటర్ ద్వితీయ వార్షికోత్సవము

అవతార్ మెహెర్‌బాబా ముటుకూరు సెంటర్ ద్వితీయ వార్షికోత్సవము 14.10.12న ఘనంగా జరుపుకొన్నట్లు శ్రీ యాగంటి సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సెంటరు అధ్యక్షులు శ్రీ కొలిశెట్టి వెంకట నరసింహారావు సప్తవర్ణ పతాకావిష్కరణ చేశారు. శ్రీమతి శారద, శ్రీ వి. అచ్యుతరావు, శ్రీ శాంతారాం, శ్రీ కె. ప్రభాకర మూర్తి, శ్రీ పద్మనాభరెడ్డి శ్రీ యం. రామారావు తదితరులు బాబావారి ప్రేమ సందేశాలపై ప్రసంగించారు. శ్రీ కనకయ్య కార్యక్రమ సంధానకర్తగా వ్యవహరించారు.

# తణుకులో ప్రేమిక సహవాస్

తణుకు పట్టణంలో స్థానిక పురపాలక సంఘ భవనంలో శ్రీ పి.వి.ఎస్.ఎన్. శర్మ ఆధ్వర్యంలో నవంబరు 18న బాబావారి ప్రేమిక సహవాస్ ఘనంగా నిర్వహించారు.

మున్సిపల్ శాఖ కమీషనర్ శ్రీ కె. సాయిరాం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. శ్రీ పి.వి.ఎస్.ఎన్. శర్మగారు ప్రచురించిన బాబా ప్రార్ధనలు, హారతులు మరియు చాలీసా పుస్తకాలను కమీషనర్ ఆవిష్కరించారు. శ్రీ శర్మ గారి సతీమణి శ్రీమతి విజయలక్ష్మి కామేశ్వరి గారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఇస్తున్న రూ. 5000/- లను ఏలూరు సెంటర్ శ్రీ లలిత్ కుమార్‌కు మున్సిపల్ కమీషనర్ అందజేశారు. ఈ సహవాస్‌లో బాబా ప్రేమికులు శ్రీ పసుమర్తి సత్యనారాయణ, శ్రీ యు. బాపిరాజు, శ్రీ హరనాథ్ బాబా, డా॥ విజయసారధి తదితరులు బాబా సత్యప్రేమ సందేశాలపై ఉపన్యసించారు. శ్రీ మల్కిపురం రామారావు, డా॥ రాధాకృష్ణ, చిప్పళ్ళ (దువ్వ గ్రామం) వారి బాబా పాటలు

# వివాహం

శ్రీమతి పెణుజూరు సుగుణ, శ్రీ పెణుజూరు బలరామయ్య గార్ల ఏకైక పుత్రిక చి॥ల॥సౌ॥ విద్యాధరి వివాహం చి॥ నగేష్‌తో 16.12.2012 ఆదివారం ఉదయం 11:15 ని.లకు, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణమండపం, కొత్తవూరు, అనంతపురంలో జరుపుతున్నట్లు ఆహ్వానం పంపినారు.

# విజయనగరం సెంటరు

అవతార్ మెహెర్‌బాబా విజయనగరం సెంటరు 32వ వార్షికోత్సవాన్ని ఇటీవల నవంబరు 18న నిర్వహించినట్లు కార్యదర్శి యన్. మెహెర్ శ్రీని తెలిపారు.

**మీ వార్షిక, జీవిత సభ్యత్వం సక్రమంగా చెల్లించవల్సింది. గత రెండేళ్ళుగా వార్షిక సభ్యత్వం చెల్లించని సభ్యుల చిరునామాలను 2013 జనవరి నుండి తొలిగించనున్నాం.**

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్వర్ధిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
పరమాత్మవు,
అల్లాహ్, ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.

## ఏలూరు బాబా సెంటరు 60వ వార్షికోత్సవం

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు సెంటరు 60వ వార్షికోత్సవాన్ని **2012 డిశంబరు 24 సాయంత్రం 6 గంటల నుండి 25 వ తేది మధ్యాహ్నం 1.30 నిముషాల దాకా** ఏర్పాటుచేసినట్లు కార్యదర్శి శ్రీ యు. బాపిరాజు **(93983-24096)** ఒక ప్రకటనలో తెలిపారు.

## జొన్నాడలో 119 రోజుల బాబానామస్మరణ

తూర్పు గోదావరి జిల్లా, ఆలమూరు మండలములోని జొన్నాడ గ్రామంలో అక్టోబరు 30, 2012 నుండి ఫిబ్రవరి 26, 2012 వరకు ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు మెహెర్‌బాబా 119వ జన్మదిన సందర్భముగా, 119 రోజులపాటు అవతారుని దివ్యనామస్మరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సెంటరు అధ్యక్షులు శ్రీ తాడి జనార్ధనరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. కాగా, ఆఖరి 9 రోజులుపాటు 24 గంటలపాటు నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. ఆసక్తి గల బాబా ప్రేమికులందరికీ ఆహ్వానం పలుకుతున్నట్లు జొన్నాడ బాబా సెంటరు అధినేత శ్రీ తాడి రామ్మోహన్‌రెడ్డి (77020 97886, 94417 10432) తెలిపారు.

## గాజువాక సెంటర్ 6వ వార్షికోత్సవం

గాజువాక సెంటర్ 6వ వార్షికోత్సవం సందర్భంగా 20-1-2013 ఉ. 9 నుండి 1 గంట వరకూ బాబా ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకోసం-9701026527 సంప్రదించగలరు.

## కామారెడ్డిలో నిత్య నగర సంకీర్తన

నిజామాబాద్ జిల్లా కామారెడ్డి సెంటర్‌లో అవతార్ మెహెర్‌బాబా 119వ జన్మదినోత్సవాలను 2012 అక్టోబరు 30 నుండి 2013 ఫిబ్రవరి 25 వరకూ ప్రతి రోజూ స్థానిక రాం మందిర్ రోడ్ నుండి ఉదయం 5 నుండి 6 వరకూ నగర సంకీర్తన నిర్వహిస్తున్నట్లు సెంటర్ అధ్యక్షులు శ్రీ యెల్లంకి రాజేశం (92472 39444) ఒక ప్రకటనలో తెలిపారు.

## యాప్రాల్‌లో ఏకాహం

హైదరాబాద్‌లోని యాప్రాల్‌లో శ్రీ మల్లాది కృష్ణానంద్ ఇంట్లో 2013 ఫిబ్రవరి 10, రెండవ ఆదివారం తెల్లవారుఝామున 5 గంటల నుండి సా. 5 గంటల దాకా మెహెరుని ఏకాహం నిర్వహిస్తున్నట్లు బాబా ప్రేమికులందరూ తప్పక విచ్చేయ్యాలని ఆయన కోరారు.

# జీవిత సభ్యతం

**2012** నవంబరు – డిశంబరు నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | డిశంబర్ | పి. దుర్గ, హైదరాబాద్ | 500.00 |
| 2. | డిశంబర్ | జి.జి. జగదీష్ బాబు, వినుకొండ | 1000.00 |
| 3. | డిశంబర్ | జి. రామారావు, మల్కిపురం. తూ.గో | 500.00 |
| | | మొత్తం | **2000.00** |

# పత్రిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/– (వెయ్యి రూపాయలు). 2. రెండు దఫాలుగా కూడా రూ.500/– చొప్పున చెల్లించవచ్చు. 3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది. 4. వార్షిక సభ్యత్వం రూ.100/– పోస్టల్ మనీ ఆర్డర్ ద్వారా పంపవలిసింది. 5. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

**మా అడ్రస్: ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్–500087. ఫోన్:99595–53218, email: malladisukku@gmail.com**

# మెహెరాబాద్ అభివృద్ధికై

మెహెరాబాద్ అభివృద్ధికై బాబా ట్రస్టుకు విరాళాలు అందజేయవల్సిందిగా ట్రస్టు చైర్మన్ భావూ కల్చూరీ ఒక ప్రకటనలో కోరారు. డొనేషన్లు ఆన్‌లైన్ బ్యాంకు అక్కౌంటు –Bank of Maharashtra, M.G. Road Br. Ahmednagar (M.S) SB Account No. 20098450037, IFSC code MAHB0000024 ద్వారా ఆన్‌లైన్‌లో పంపవల్సిందిగా కోరుతున్నారు.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2012-2014, **Dt.19-12-2011**